18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 25 జనవరి 2025 | పేజీలు 11

## తిరుపతి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి.హర్షవర్ధన్ రాజు

**గతంలో ఇక్కడ పని చేసిన అనుభవంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తా**

**జిల్లాలో శాంతి భద్రతలు కాపాడటానికి, పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచటానికి నూతన దిశగా ముందడుగు వేస్తాను**

**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లా అనేది ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాంతం కావడంతో ఇక్కడ ప్రజల సహకారం ముఖ్యం, శాంతిభద్రతలను పరిరక్షించేందుకు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని అలాగే పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరూ సహకరించాలని,కొత్త శక్తితో, నిబద్ధతతో పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉంటారని ఆశిస్తున్నాను. తిరుపతి జిల్లాకు మళ్లీ సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు నిజంగా నేను అదృష్టంగా భావిస్తున్నాను. నా సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించి, శక్తి వంచన లేకుండా చెసే విధంగా నా ప్రయత్నం నేను చేస్తాను. తిరుపతి అనేది ఆధ్యాత్మిక కేంద్రం, ఇక్కడకు రోజుకు చాలా భక్తులు వచ్చి వెళుతుంటారు, వారికి సేవ చేయడం పోలీసుల కర్తవ్యంగా నేను భావిస్తున్నాను. పోలీస్ సిబ్బంది అందరూ మంచిగా సేవ చేసినట్లయితే ఆ దేవా దేవుడికి సేవ చేసినట్లే అదే విధంగా రానున్న ముందు రోజుల్లో పోలీసు సిబ్బంది అందరూ విధులను క్రమశిక్షణతో నిర్వహిస్తారని భావిస్తున్నాను. మార్పు అనేది నేను ముందుగా నే చెప్పలేను పనులు చేసి చూపిస్తాను. మనం చేస్తున్న విధులను సక్రమంగా చేసే విధంగా ప్రతి సిబ్బంది ప్రయత్నించాలి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలి, అప్పుడే మార్పు అనేది ప్రజల నిర్ణయిస్తారు. కాబట్టి కష్టపడి పని చేయాలి. ముఖ్యంగా శాంతి భద్రతల విషయంలో గాంజా, ఓపెన్ బూసింగ్, విజిబుల్ పోలీసింగ్, వీటిపై అధిక ప్రాముఖ్యత తీసుకుంటానని జిల్లా ఎస్పీ అన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి**

**ఆబా కార్డుల కొరకు వంద శాతం రిజిస్ట్రేషన్‌లు చేయండి**

**వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండియన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవలసిందిగా వైద్య సిబ్బందిని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపన్డియన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి మాతా శిశు సంరక్షణ కార్యక్రమాల అమలు, వ్యాధి నిరోధక కార్యక్రమాలు, ఆసుపత్రి భవన నిర్మాణ నాణ్యత, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ రికార్డ్స్, తదితర అంశాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ మాట్లాడుతూలి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులకు ఖర్చు పెడుతున్నదని, క్షేత్ర స్థాయిలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. జిల్లాఅధికారులు సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రులకు వస్తున్న వ్యాధిగ్రస్తులకు సంబంధించి ఓపి రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి వ్యక్తికి సంబంధించి వైద్య సేవల కోసం ఆబా కార్డును ప్రభుత్వం అందిస్తున్నదని, వంద శాతం రిజిస్ట్రేషన్‌లు చేయాలని సూచించారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం అయిన తరువాత వరకు తల్లి, బిడ్డ ఆరోగ్య పరిస్థితుల పై ఆశాలు, ఏఎన్ఎంల నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.. ప్రతిరోజు వైద్యాధికారులు కిందిస్థాయి సిబ్బంది అయినా ఎమ్మెల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశ, సూపర్వైజర్‌తో ప్రతి రోజు అన్ని కార్యక్రమాలను సమీక్షించాలని, ఎప్పిపికి వెళ్ళినప్పుడు అక్కడే ఆగ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల విషయాలను సమీక్షించి రెక్టిపై చేసుకోవాలని,

మిగతా 8లో

## జాతీయ రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**భూ సమస్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష**

**గూడూరు, మేజర్‌న్యూస్:** కృష్ణపట్నం పోర్ట్‌తో అనుసంధాన జాతీయ రహదారుల నిర్మాణంలో భూ సేకరణ



సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 16వ నంబర్ జాతీయ రహదారి నుంచి అదానీ కృష్ణపట్నం పోర్టుతో అనుసంధాన జాతీయ రహదారులైన సాగరమాల(4 వరుసలు), భారతమాల (6 వరుసలు) జాతీయ రహదారులను పరిశీలించారు. కలెక్టర్ రెండు రహదారుల గుత్తేదారులు చిల్లకూరు, కోట రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. భూసేకరణకు సంబంధించిన నిబంధనల ప్రకారం రైతులకు నష్ట పరిహారాన్ని అందించి సకాలంలో భూసేకరణ ప్రక్రియకు సంబంధించిన పనులను పూర్తి చేయాలన్నారు. నాయుడుపేట, తూర్పు కనుమూరు 6లైన్ జాతీయ

మిగతా 2లో

# అన్నదాతల వర్రీ..

**పెట్టుబడి మోపెడు.. దిగుబడి గుప్పెడు..**

**గిట్టుబాటు ధర లేక నైరాశ్యంలో రైతన్నలు**

**గతేడాదితో పోలిస్తే రూ. 500 వరకు తగ్గిన క్వింటాల్ బియ్యం బస్తా**

**ప్రభుత్వమే ఆదుకోవాలని మొర**



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:**

ప్రస్తుత తరుణంలో వ్యవసాయం చేయడం జూదంతో సమానంగా మారింది. గతంలో ఎకరా పొలంలో ఫలానాపంట వేస్తే ఇంత దిగుబడి వస్తుంది.. డిమాండుకు తగ్గట్టుగా గిట్టుబాటు ధరను రైతులు అంచనా వేసి పంటలు సాగు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. వ్యవసాయం అన్న వ్యసనానికి బానిసైన అన్నదాతలు వరుస నష్టాలు వస్తున్నా పొలాలను మాత్రం బీడు పెట్టడం లేదు. తొట్టంబేడు పరిధిలో వరి పంటను 10,500 ఎకరాల్లో సాగు చేశారు. వరిరకం విత్తనాలు కావచ్చు లేదా నాట్లు కావచ్చు, ఎరువులు, ఇతరత్రా కూలీల ఖర్చులు అన్ని కలిపితే ఒక ఎకరాకు దాదాపు రూ.28,000 నుండి రూ.30వేల వరకు ఖర్చు వస్తుంది. పెరిగిన ధరల నేపథ్యంలో అంత ఖర్చు చేసి వరి పంటను సాగుచేసిన

మిగతా 8లో

## పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే అర్జీల పరిష్కారాన్ని అధికారులందరు సీరియస్‌గా తీసుకొని పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్‌లతో ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి అధికారుల వద్దకు వస్తారని ఈ విషయంలో చేయదగిన అంశాలను సకాలంలో పరిష్కరించడం ద్వారా మనపై ప్రభుత్వంపై నమ్మకం మరింతగా పెరుగుతుందని ఈ దిశగా అధికారులందరూ బాధ్యతగా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని పనిచేయాలని ఆదేశించారు..అర్జీ దారుడితో సమస్య గురించి మాట్లాడడం ద్వారా సమస్యపై పూర్తిగా అర్థం కావడం తద్వారా పరిష్కారానికి సులువు తుంద న్నారు. ఆర్థికపరమైన అంశాలు మినహా పరిష్కారం చేయదగ్గ అంశాలను నిర్దేశిత గడువు లోపల పరిష్కరించాలన్నారు. ఎండార్స్మెంట్ ఇచ్చే విషయంలో కూడా అర్థ వంతంగా ఉండాలని ఆదేశించారు. ఆర్డీఓలు బియాండ్ ఎస్ఎల్‌లోకి వెళ్లిన అర్జీలను అందుకు గల కారణాలను సమీక్షించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్‌తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల నిర్మాణం పనులను వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

రహదారుల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. భారతమాల జాతీయ రహదారి గుత్తేదారు అప్కో క్యాంప్ కార్యాలయంలో ఆరు వరుసల జాతీయ రహదారుల నిర్మాణం, గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, ఫోర్ట్ కనెక్టివిటీ ప్రాజెక్ట్ పై గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, నెల్లూరు నేషనల్ హైవే పి డి చౌదరి, నేషనల్ హైవే, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులతో జిల్లా కలెక్టరేట్ సమీక్ష సమావేశం నిర్వహించారు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, ఫోర్ట్ కనెక్టివిటీ ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. రహదారుల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి కావడానికి ఇరిగేషన్ , రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో సైట్ ఇంజనీర్ వేణు గోపాల్, కోట, చిల్లకూరు, ఓజిలి, నాయుడు పేట తహసిల్దార్లు జెజె.రావు, శ్రీనివాసులు, పద్మావతి, రాజేంద్ర, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు, పవన్ పాల్గొన్నారు.



## రహదారి విస్తరణ పనులు చేపట్టిన మున్సిపల్ కమిషనర్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీలో పరిధిలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా రహదారి విస్తరణ పనులు చేపట్టారు. నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట పాత జిఎన్‌టి రోడ్డు కిరువైపులా పేరుకుపోయిన మట్టిని మున్సిపల్ సిబ్బంది దోజర్‌తో తొలగించారు. మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా మాట్లాడారు. పాత జి.ఎన్.టి రోడ్డుకు ఇరువైపులా సుమారు పది అడుగుల మేర మట్టి పేరుకుపోవడంతో రహదారి కుంచించుకు పోయి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని అన్నారు.రహదారి మార్జిన్ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవు అన్నారు. పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



## ఆడపిల్లలను ఎదగడానికి ప్రోత్సహిద్దాం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఆడపిల్లలను అన్ని విధాలుగా ఎదగడానికి ప్రోత్సహించాలని బొమ్మసముద్రం ప్రభుత్వఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ్ కుమారి అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. విజయకుమారి మాట్లాడుతూ బాలికలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆడపిల్లను కాపాడుకొని వారి జీవితంలో ఎదగడానికి అన్ని విధాలుగా ప్రోత్సహించేందుకు అవగాహనలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాలికల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు.




## శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో విద్యారణ్య స్వామి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు హంపి పీఠాధిపతి విద్యారణ్య స్వామి శుక్రవారం దేవస్థానంకు విచ్చేశారు. వారిని దేవస్థానం డిప్యూటీ ఓ ఎన్.ఆర్ కృష్ణారెడ్డి స్వాగతం పలికి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఓ ఎన్.ఆర్ కృష్ణారెడ్డి పి.ఆర్.ఓ రవి, వేదపండితులు జోషి శర్మ ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ బాలికాదినోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** జాతీయ బాలికా దినోత్సవాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని పలు ఉన్నత పాఠశాలల్లో బాలికా దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబి పాల్గొని బాలికల ప్రాధాన్యతను వివరిస్తూ ఎవ్వరైనా ఒకటేనన్న విధంగా తల్లిదండ్రులు సమానత్వం పాటిస్తే సమాజం కూడ అందుకనుగుణంగా వ్యవహరిస్తుందన్నారు. బాలికల చదువుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గూడూరు, కడివేడు, పాలిచర్లవారిపాళెం తదితర ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రేణుక, అంగన్‌వాడి వర్కర్లు సుగుణ, రాధమ్మ, భారతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ని సన్మానించిన ఎమ్మెల్యే నెలవలవిజయశ్రీ దంపతులు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఫ్లెమింగో ఫెస్టివల్ విజయవంతం చేసేందుకు సహకరించిన తిరుపతి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ – పార్థసారథి దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. గూడూరుకు వెళుతున్న కలెక్టర్ మార్గ మధ్యలోని నాయుడుపేట మండలపరిషత్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే విజయశ్రీ ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని కలెక్టర్‌ను సత్కరించారు. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ చిగురుపాడు రహదారి అధ్వాన్నంగా మారిందని నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ పెరంశెట్టి శ్రీరామ్‌ప్రసాద్ కలెక్టర్‌ను కలిసి మేనకూరులో మామిడి కాలువ ఆక్రమించి నిర్మాణం చేస్తున్న విషయమై ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో కలెక్టర్ స్పందించి ఈ విషయమై ఇరిగేషన్ అధికారులతో పాటు సంబంధిత అధికారులతో పరిశీలన చేయించి తగుచర్యలు చేపడుతున్నామన్నారు. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్న కమ్మవారిపాళెం రహదారి నిర్మాణానికి ఇటీవల కలెక్టర్ స్వయంగా నిధులు మంజూరు చేసేందుకు రూ 4కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి పంపించి ఉన్నారని త్వరలోనే మంజూరవుతారని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని పలు రహదారుల అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం అందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్‌బాబు, తహశీల్దార్ మాగర్ల రాజేంద్ర, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, జెడ్పీటీసీ పల్లమాల రామిరెడ్డి, మాజీ ఎంపీపీ తుపాకుల కన్నెమ్మ, నాయకులు సన్నారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, పేరంశెట్టి శ్రీరాంప్రసాద్, దార్ల రాజేంద్ర, మొండెం బాబు, డాక్టర్ రాయపాటి రాజేంద్రప్రసాద్, ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, గోనుబాబు, మిడత సూరిబాబు, ముత్యాలయ్య, రవి, తుపాకుల కన్నెమ్మ, నాశిన సంపూర్ణమ్మ, భవాని, హైమావతి, రేవతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## సీఎన్ఆర్ కళాశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు




**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో సీఎన్ఆర్ కళాశాలలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ మాంటి కార్లోలిమిటెడ్ హైవే ఫేస్- ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ముఖేష్ కుమార్ పాల్గొన్నారు. గుప్తా సైట్ ఇన్చార్జ్ బోలేందర్ సింగ్ మాట్లాడుతూ భద్రతే,నీ జీవితానికి నేస్తం.అది లేకుంటే నీ జీవితం అస్తవ్యస్తమన్నారు. ఒక భద్రతా సందేశం కొన్ని వేల మంది ప్రాణాలను కాపాడుతుంది అన్నారు. వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ ,సీటు బెల్టులను ధరించి నడపాలి అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు నిదానంగా సురక్షితంగా నడపాలి అన్నారు.

భద్రత అంటే ఎటువంటి అపాయం జరగకుండా ఉండడం, వాహనాలను నడిపేటప్పుడు మద్యం తాగి నడపకూడదు. పాదచారులందరూ కూడా రహదారులను దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ ప్రదేశంలోనే దాటాలి .రోడ్లను దాటేటప్పుడు రెండు వైపులా నిదానంగా పరిశీలించి దాటాలన్నారు. కూడలి ప్రాంతాలలో సిగ్నల్స్‌ను నిశితంగా పరిశీలించి నిదానంగా వాహనాలను నడపాలన్నారు. చిన్నపాటి అజాగ్రత్త వలన ఎంతోమంది ప్రాణాలను కోల్పోయి వారి కుటుంబాలన్నీ కూడా అనాధగా మారే అవకాశాలున్నాయన్నారు. తదనంతరం ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, విద్యార్థులు ర్యాలీగా వెళ్తూ రోడ్డు భద్రత నినాదాలు సడక్ సురక్ష – జీవన్ రక్ష చేస్తూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు లోకేష్మ,శాల ప్రిన్సిపల్ రామచంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, అధ్యాపకులు, విద్యార్థులు మాంటికార్లో లిమిటెడ్ సిబ్బంది వినోద్ కర్సంగే, లక్ష్మీ కుమార్, బీర్బల్ సింగ్ పాల్గొన్నారు.

## జీ తెలుగు సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం

**జనవరి 27న ప్రారంభం**

**సోమవారం- శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** జీ తెలుగు ఛానల్ ఆరంభం నుంచి ఆసక్తిరమైన అంశాలతో, ఆకట్టుకునే కాన్సెప్ట్‌తో ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలను అందిస్తూ తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచుతోంది. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్‌తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు మరో కొత్త సీరియల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుంది. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్విరు) అనే ఒక స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ(చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోంది. కారు ప్రమాదంతో మానసిక వైకల్యానికి గురైన బాలకృష్ణ ఆరోగ్యం బాగుపడేందుకు అతణ్ని రామాపురం తీసుకొస్తారు. కుటుంబ బాధ్యతలతో సాగుతున్న త్రిపుర జీవితం బాలతో ఎలా ముడిపడుతుంది? బాల ఆరోగ్యం బాగుపడేందుకు త్రిపుర ఏం చేసింది? ఇద్దరి జీవితాల్లో వచ్చే సమస్యలేంటి? అనే విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ని మిస్ కాకుండా చూసేయండి. ప్రతిభావంతులైన నటీ నటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఎన్నాళ్లో వేచిన హృదయం సీరి యల్ జీతెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. చందు గౌడ, తన్విరు ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముంతాజ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కళ్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. అద్భుత మైన కథాంశం, ఆసక్తికరమైన మలుపు లతో సాగే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ మీరూ తప్పక చూడండి.



## ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో జాబ్ మేళా

**గూడూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, సీడ్‌ఆఫ్, డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి లోకనాథం తెలిపారు. ఈనెల 28వతేదిన నిర్వహించే జాబ్ మేళాకు బహుళ జాతీయ కంపెనీలు వస్తాయని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ లేదా డిప్లమా ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణులైన యువతీ యువకులు అర్హులన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యార్హత సంబందించిన సర్టిఫికెట్స్ బయోడేటా ఫొంతోపాటు రిజిస్ట్రేషన్ లింక్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకొని అడ్మిట్‌కార్డుతో జాబ్ మేళాకు హాజరవ్వాలన్నారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఓంసాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలోఅన్నదానం నిర్వహించారు. శుక్రవారం జేవివి ఉపాధ్యక్షులు చెంచు నారాయణ కుమారుడు నీలేష్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు భోజనాలు పంపిణీ చేశారు. వృద్ధులకు ఎటువంటి అవసరాలు ఉన్నా జేవివి ఆధ్వర్యంలో నెరవేరుస్తామన్నారు. ముందు కూడా ఏదైనా అవసరమైతే సమకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, పురుషోత్తమరావు, రామమోహన్, సుబ్బారావు, ప్రభాకర్, ఆనంద్, కార్యనిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రారంభ దశలోనే విద్యార్థులు వికాసవంతులు కావాలి

### శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండూరుపాలెంలో విద్యావికాస కేంద్రం ప్రారంభం

### శ్రీ భారత్ ట్రస్ట్ చైర్మన్ కె కోటేశ్వరరావు

**వాకాడు, మేజర్‌న్యూస్:** విద్యార్థుల అభివృద్ధి, వారి ఉన్నత స్థితి మొత్తం కూడా పాఠశాల విద్య ప్రాదమిక దశలోనే ప్రారంభమవుతుందని శ్రీ భారత్ ట్రస్ట్ చైర్మన్ కె.కోటేశ్వరరావు తెలిపారు. వాకాడు మండలం కొండూరు పాలెం మత్స్యకార గ్రామంలో శుక్రవారం శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా వికాస కేంద్రాన్ని (సాయంత్రం పాఠశాలను) ప్రారంభించినట్లు శ్రీ భారత్ ట్రస్ట్ చైర్మన్ కె కోటేశ్వరరావు తెలిపారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ పేద విద్యార్థులందరూ కాన్వెంట్, కార్పొరేట్ స్థాయిలో పాఠశాలకు వెళ్లలేని పరిస్థితుల్లో వేలాది కుటుంబాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో ప్రాథమిక విద్య ప్రారంభ దశలోనే వివేకవంతులు కాగలరని గుర్తించి సాయంత్రం సమయంలో మంచి ప్రతిభ గల విద్యార్థులుగా తీర్చిదిద్దే ప్రయత్నం శ్రీ భారత్ ట్రస్ట్ చేస్తుందని కోటేశ్వరరావు తెలిపారు.మత్స్యకార పిల్లలకు సాయంత్రం పూట 2వ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు విద్యతో పాటు, యోగాసనాలు, క్రీడలు, ఆరోగ్యం తదితర విషయాలపై విద్యార్థులకు శిక్షణ ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంక్షేమ సంఘం నాయకులు, వాకాడు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వి వెంకట రమణయ్య కొండూరు చిన్న వెంకటేశ్వర్లు, గ్రామ కాపులు కె రజని, టీ అంకయ్య, యస్ అంకయ్య,విద్యా వికాస కేంద్రం ఉపాధ్యాయురాలు ఇలేఖ్య, కె శ్రీనివాసులు, బి బాబు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈఓ గణపతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీరంగంపల్లి ఉన్నత పాఠశాలలో వందరోజుల కార్యక్రమం తీరుని పరిశీలించారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకే వంద రోజులు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టినట్లు ఆయన తెలిపారు. సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించేటప్పుడు కచ్చితంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. విద్యార్థులు హాజరు గురించి హెచ్‌ఎం మధుని అడిగి తెలుసుకున్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం మరుగుదొడ్లు, వంట గదిని ఆయన పరిశీలించారు.



## ఎమ్మెల్యే చొరవతో విద్యుత్తు మరమ్మత్తులకు పరిష్కారం

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్.పురం మండలం తయ్యూరు పంచాయితీ పెద్ద తయ్యూరు దళితవాడలో కరెంటు స్తంభాలు విరిగిపోయేస్థితిలో ఉందని గ్రామస్తులు గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, డాక్టర్ విఎం.థామస్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందిస్తూ విద్యుత్ శాఖ ఏఈ గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఏఈ గ్రామాన్ని సందర్శించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తమ సమస్యను పరిష్కార మార్గం చూపిన ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.ఎం.థామస్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు నాగరాజు గ్రామ పెద్దలు సుబ్రహ్మణ్యం రవి తులసిమని పాల్గొన్నారు.



## సూక్ష్మ సేద్యంలో ఆధునిక వ్యవసాయంపై వర్క్‌షాప్



**గూడూరు, మేజర్‌న్యూస్:** సూక్ష్మ సేద్యం ద్వార ఖర్చు తక్కువతో అధిక దిగుబడికి అవకాశం ఉంటుందని అదానీ ఫౌండేషన్ జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆదాని ఫౌండేషన్ సహకారంతో గుమ్మళ్లదిబ్బ గ్రామంలో రైతులకు సూక్ష్మసేద్యం (మైక్రో ఇరిగేషన్)పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కెఎఫ్‌పిసిఎల్ (కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్)లో సభ్యులైన రైతులకు ప్రభుత్వ వ్యవసాయం, చిన్న నీటిపారుదల పథకాలపై అదానీ ఫౌండేషన్ ఒక్క రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించింది. కెఎఫ్‌పిసిఎల్‌లో సభ్య రైతులకు వివిధ ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడానికి వ్యవసాయం, చిన్న నీటిపారుదల పథకాల నుండి ప్రయోజనం పొందడానికి అదానీ ఫౌండేషన్ ఒక్క రోజు వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు అందుబాటులోకి తెచ్చిన వ్యవసాయ పథకాలను జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి వివరించారు. రైతులకు అందుబాటులో ఉన్న వివిధ పథకాలను గూడూరులోని ఉద్యానశాఖ అధికారి కార్తీక్ హార్టికల్చర్ మిషన్ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. వర్క్‌షాప్‌కు 25మంది రైతులు పాల్గొన్నారు. రైతులకు కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ రైతులకు పరికరాలను పంపిణీ చేశారు. కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చెందిన సిహెచ్ వెంకటేశ్వర్లు వ్యవహరించగా,అదానీ ఫౌండేషన్ అగ్రికల్చర్ కన్సల్టెంట్ డాక్టర్ ఆర్ సెల్వరాజ్ వెంకటేశ్వర్లు, షేక్ సఫీ, షేక్ షాహుల్, హమీద్, అరుణ్, గుమ్మళ్లదిబ్బ, కొత్తూరు పెద్ద కాపు శ్రీనివాసులు, వెంకయ్య, పాండు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం




**కేవీబి.పురం, మేజర్‌న్యూస్:** బాలిక దినోత్సవం సందర్భంగా ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయంలో కే.విబి. పురం మండలంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రగతిసంస్థ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి మాట్లాడుతూ మాతృమూర్తిగా పిలవడానికి కారణమైన ఆడపిల్ల భవిష్యత్తు సమాజంలో జరిగే వివిధ దురాచారాలు, బాల్యవివాహాల వల్ల అంతమవుకూడదన్నారు. ఆడపిల్లలు భవిష్యత్తులో చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, తోటి వారిని గౌరవిస్తూ మీరు కూడా గౌరవించ పడాలని తెలిపారు. బాల్య వివాహం అనే ఈ సామాజిక అంటువ్యాధిని బాలబాలికలు తరిమి కొట్టాలని రాబోయే రోజుల్లో దేశంలోని బాల్య వివాహాలు లేకుండా చేయడంలో మనందరం భాగస్వామ్యమవ్వాలని తెలిపారు విద్యార్థులకు వారి హక్కులను, బాధ్యతలను గుర్తు చేస్తూ బాల్యవివాహాలు, వాటి వల్ల కలిగే అనార్థాల పైన అవగాహన కల్పించి, భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కావలసిన వంటి సూచనలు అందించి, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని యుక్త వయసులో ఎలాంటి ఆకర్షణలకులోను కారాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం సుకన్య, ఉపాధ్యాయురాలు శశికళ సతీ సావిత్రి, ప్రమీల, మంజు వాణి, రిశ్వాన బేగం, సుబ్రత్నమ్మ, ప్రగతి సంస్థ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి కమ్యూనిటీ ఆర్గనైజర్స్ మల్లికార్జున, లత, మధు కుమార్ పాల్గొన్నారు.

## ఏపీఎన్జీఓ తాలూకా అధ్యక్షులుగా కృష్ణయ్య

**వాకాడు, మేజర్‌న్యూస్:** ఏపీ ఎన్జీవో సంఘం వాకాడు తాలూకా యూనిట్ నూతన అధ్యక్షుడిగా (ఫార్మాసిస్ట్) తిరుమూరు కృష్ణయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా (రెవెన్యూ ఇన్స్పెక్టర్) అఖిల్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా, యనమల శంకర్, జాయింట్ కార్యదర్శిగా, ఎం.హరిబాబులు ఎన్నికయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం వాకాడు మండల కేంద్రంలో ఉన్న ఇరిగేషన్ ఇన్స్పెక్షన్ బంగ్లాలో జాయింట్ యాక్షన్ కమిటీ ఎలక్షన్ ఆఫీసర్స్ జనార్ధన్, గిరిబాబు ఆధ్వర్యంలో పై వారిని ఎన్నికోవడం జరిగింద అన్నారు ఏపీ ఎన్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ వేము దినకర్ పర్యవేక్షణలో ఈ కార్యవర్గం ఎన్నిక జరిగింది. తిరుమూరు కృష్ణయ్యకు అభినందనలు, భారీ సన్మానం వాకాడు తాలూకా ఎన్జీవో అధ్యక్షుడిగా ఎన్నికైన తిరుమూరు కృష్ణయ్యకు ఆయన అభిమానులు, మిత్రులు, సహచరులు, శ్రేయోభిలాషులు పలువురు అభినందిస్తూ సన్మానం చేశారు. టిడిపి నాయకుడు అరుణ్ కుమార్, ఎన్జీవోల సమస్యలపై పోరాడాలని పలువురు కాంక్షించారు.



## గ్రామాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

### అధికారులు పంచాయతీ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** గ్రామ పంచయతీల్లో త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుధ్య పనుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీపీ బ్రహ్మానందం రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు వారి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కమ్మపల్లి, కుప్పంబాదూరు పీహెచ్సీ వైద్యులకు సూచించారు. అంగన్వాడి సూపర్వైజర్లు బాలింతలు, కిషోర బాలికలకు, అంగన్వాడి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని క్రమం తప్పకుండా అందించాలన్నారు. పీఎం సూర్య ఘర్‌లో భాగంగా ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ గిరి తెలిపారు.

జడ్పీటీసీ ఢిల్లీ రాణి మాట్లాడుతూ లైన్మెన్లు గ్రామాలలో స్నేహపూరితంగా ఉండి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీపీ ఆదేశాల మేరకు అనుప్పల్లి వైపు నూతనంగా బస్సును ప్రారంభించినట్లు ఆర్టిసి ప్రతినిధి శంకర్ నాయుడు తెలియజేశారు. రాయల చెరువు ముంపు ప్రాంత రైతులకు రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో వారి సమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే మొరవ కాలువ రైతులకు నష్ట పరిహారం అందించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# పిల్లలకు కష్టం విలువ తెలిసేలా పెంచాలి : ప్రభుత్వ విప్ శ్రీకాంత్

**శాంతిపురం మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రులు పిల్లలకు కష్టం విలువ తెలిసేలా పెంచాలని కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. స్థానిక పరమహంస యోగానంద విద్యాలయా 24వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వం విప్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, విద్యాలయ చైర్మన్ గోపాల్జి అగర్వాల్ పాల్గొని పరమహంస యోగానంద చిత్రపటా నికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ... నేటి సమాజంలో పిల్లలు కష్టం విలువ తెలియకుండా తల్లిదండ్రులు పెంచుతున్నారని, అలా కాకుండా కష్టం విలువ తెలిసేలా పిల్లలను పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. తల్లిదండ్రుల ఆలోచనలను పిల్లలపై వృద్ధి పిల్లలను ఒత్తిడికి గురి చేస్తున్నారని అలా చేయడం మంచి పద్ధతి కాదన్నారు. విద్యార్థులు మంచి నడవడికతో మెలగాలన్నారు. పిల్లలకు ఒత్తిడి లేని విద్యను పాఠశాలలు అందించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ఏ ఒక్కరితో పోల్చడం మంచిది కాదన్నారు. పిల్లలు ఎప్పుడూ దేనిపై శ్రద్ధ చూపుతారు దానిపై మరింత పట్టత్వం సాధించేలా పిల్లలకు తల్లిదండ్రులు సహకరించాలన్నారు. విద్యార్థులు రేపటి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. పిల్లలను మంచిగా గైడ్ చేసి మంచి సిటిజన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎంతోమంది పిల్లలతో తల్లిదండ్రులతో మాట్లాడేందుకు ఈ అద్భుతమైన అవకాశం ఇచ్చిన శ్రీ పరమాంస యోగానంద విద్యాలయ యాజమాన్యానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

**విలువలతో కూడిన విద్యనందిస్తున్నాం - చైర్మన్ గోపాల్ అగర్వాల్**

శ్రీ పరమాంస యోగానంద విద్యాలయంలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని విద్యాలయ చైర్మన్ గోపాల్జి అగర్వాల్ అన్నారు. పాఠశాల యాజమాన్యంతో పాటు తల్లిదండ్రుల సహకారంతో పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. గురువు పరమహంస యొక్క మాటలు ద్వారా ఈ విద్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఎంతో మంది పిల్లల భవిష్యత్తుకు ఈ విద్యాలయం దేవాలయంగా మారిందన్నారు. గురువుగారి ఆశీస్సులతో పాఠశాల మరింత అభివృద్ధి చేస్తామన్నారు. 2011 లో ఇద్దరు మంది ఉపాధ్యాయులతో 11 మంది విద్యార్థులతో ప్రారంభించిన విద్యాలయం నేడు 650 మంది విద్యార్థులతో కలకలలాడుతుందన్నారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ అంశాలతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి శాంతిపురం మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు, నేతలు సర్పంచ్ విజయరామరెడ్డి చక్రపాణి రెడ్డి, చలపతి, టిడిపి మహిళా అధ్యక్షురాలు అనసూయ తదితరులు పాల్గొన్నారు.








## అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయండి : కమిషనర్ మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని ఆటోనగర్, కృష్ణారెడ్డి కాలని, అంబేద్కర్ కాలని తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ ఉమా అజయ్, ఆరోగ్యశాఖ, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక శాఖ అధికారులతో కలసి పరిశీలించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని, మురుగునీటి కాలువలు మరమ్మత్తులకు గుర్రై నీరు రోడ్లపైకి వస్తున్నాయని, త్రాగునీరు ఒకే సమయంలో సరఫరా చేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆటోనగర్ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని, ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు జరుగుతుంటే ఆపాలని, నిర్మాణాలకు ఉపయోగించే గుళ్ళ, ఇసుక తదితరాల రోడ్లపై వేయకుండా చూడాలని అన్నారు. ఆరోగ్య కేంద్రం చుట్టూ శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని అన్నారు. ప్రతి రోజూ చెత్త వాహనం వెళ్లాలని, ఒక నిర్దిష్ట సమయంలో నీరు సరఫరా చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, ఇంజినీరింగ్, ఆరోగ్యశాఖ, ప్లానింగ్ సిబ్బంది అన్నారు.



## ఆలయ కుంభాభిషేకంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలం, గోనుమాకులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యా వరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యుడు అమరనాథ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రెడ్డెప్ప రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి సన్మానించారు. కుంభాభిషేకాన్ని పురస్కరించుకొని ఆలయంలో వేద పారాయణం,గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశ ఆరాధన, మహా మంగళ హారతితో అనంతరం శ్రీ మహాగణపతి దివ్య ప్రాణ ప్రతిష్టాపన జరిగింది. అనంతరం తీర్థ ప్రసాద వినియోగంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మాజీ, ప్రస్తుత ఎంపీపీలు విజయభాస్కర్ రెడ్డి , రెడ్డెప్ప, రెడ్డి సంఘం నాయకులు అమరనాథ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డిలతో పాటు టీడీపీ మండల అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి చలపతి, ఆలయ ధర్మకర్త నాగభూషణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాగరమాల రోడ్డును పరిశీలించిన కలెక్టర్

**కోట మేజర్‌న్యూస్:** జిల్లాలోని తూర్పు కనుపూర్ నుంచి నాయుడుపేటకు కలిసే సాగరమాల రోడ్డును పరిశీలించేటందుకు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ వచ్చారు. తిరపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో మొత్తం ఐదు ప్యాకేజీ లు ఉండగా ఒక్కటి ఇనాక్టివ్ లో ఉందని మిగిలిన 4 ప్రాజెక్ట్ ల్లో 2,3,4 ప్యాకేజీ లు మన జిల్లా లో ఉన్నాయని అందులో ఒకటి తూర్పు కనుపూరు నుండి నాయుడుపేట వరకు సుమారు 35 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణంలో ఉందని దీని విలువ సుమారు 960 కోట్ల రూపాయలు ప్రాజెక్ట్ అని తెలిపారు. ఇది గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ అని అయితే ఈ ప్రాజెక్ట్ కొన్ని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వలన ఈ మధ్య కురిసిన భారీ వర్షాల వళ్ళ పనులు 10./. మాత్రమే పూర్తయ్యయని దీనికి సంభందించిన రెవిన్యూ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ లతో మాట్లాడమా జరిగిందని, ఈ ప్రాజెక్ట్ కు భూములు ఇచ్చిన ఆయా గ్రామాల రైతులకు మేలుచేసే విధంగానే కంప్రెన్సేషన్ ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు ఈ ప్రాజెక్ట్ ఈ ప్రాంతంలో రావడం వలన ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతాదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, ఎన్ హెచ్ ఎ ఐ డిపార్ట్మెంట్, కోట తహశీల్దారు, కోట ఎస్సై పవన్ కుమార్, కోట ఎంపీడీవో, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రపంచ బాలికల దినోత్సవం

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** సమాజంలో బాల్య వివాహాలను, బాలికలపై వివక్షతను, లైంగిక దాడులను నిర్మూలించాలని రొంపిచెర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.దినేష్‌కుమార్ నాయక్ అన్నారు. ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రొంపిచెర్ల కస్తూరిబా గురుకుల పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. అలా చేయకపోవడం వలన తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం, కాన్పులలో తల్లి బిడ్డ ప్రాణాలకు ముప్పు రావడం వంటి సంఘటనలు జరుగుతాయని తెలిపారు. బాలికలపై లైంగిక దాడులు ఎక్కువ అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్, కేజీబీవీ ప్రత్యేక అధికారిని సుజాత, మండల ఆరోగ్య విద్యాధికారిని రాజేశ్వరి, సీహెచ్ఓ కాంతమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్ శిరీష, హెల్త్ సూపర్వైజర్ పంకజ, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత బస్టాండ్ అభివృద్ధికి చర్యలు వేగవంతం - ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నడిబొడ్డున ఉన్న పాత బస్టాండ్ అభివృద్ధికి చర్యలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రత్యేక చొరవతో పనులు వేగవంతమయ్యాయి. పాత బస్టాండ్ ఆవరణాన్ని అత్యాధునిక హంగులతో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక ప్రణాళికల రూపొందించారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పాత బస్టాండ్ ప్రాంగణాన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన మల్టిపుల్ కాంప్లెక్స్ అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా బస్టాండ్ ఆవరణలో వ్యాపారాలు చేసుకుంటున్న వారిని ఒప్పించి, ప్రత్యామ్నాయ మార్గాలు చూపించారు. బస్టాండ్ ఆవరణాన్ని నగరపాలక అధికారులు సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించారు. స్థలం చుట్టూ తత్కాలిక ప్రహరీ నిర్మించారు. బస్టాండ్ ఆవరణాన్ని పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా బస్టాండ్ ఆవరణాన్ని సిద్ధం చేస్తున్నారు.





### ఏపీ మంత్రి కొల్లు రవీంద్రతో
## ఎంజీఎం గ్రూప్ సంస్థలు ఎండి గుడ్లూరు మయూర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గనులు. భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్రని విజయవాడలో శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎంజిఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మంత్రి కొల్లు రవీంద్రని ఆహ్వానించి శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి స్పందిస్తూ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు వస్తానని ఎంజీఎం సంస్థలను సందర్శిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.



## ఉత్తమ అవార్డులు - 2024కు ఎంపికైన తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జనవరి25(నేడు) జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎంపికయ్యారు. బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డులు - 2024 క్రింద ఈ పురస్కారం వారిని వరించింది. జిల్లా కలెక్టర్‌తో





పాటుగా జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు కూడా ఉత్తమ ఎస్పీగా బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డులు 2024 కింద ఎంపిక అయ్యారు. వీరితో పాటుగా 122-వెంకటగిరి అసెంబ్లీ నియోజక వర్గ ఈ.ఆర్.ఓ బి.సుధారాణి ఉత్తమ ఈఆర్ఓ గా, తిరుపతి అర్బన్ తహసిల్దార్ భాగ్యలక్ష్మి 167- తిరుపతి నియోజవర్గం వారు ఉత్తమ ఏ.ఈ.ఆర్.ఓ గా, తిరుపతి నుండి బిఎల్వో ఆర్. జ్యోతి, సత్యవేడు నుంచి ఎస్. పార్వతి ఉత్తమ బిఎల్వో లుగా పురస్కారాలను అందుకోనున్నారు. వీరికి శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ పురస్కారాలు- 2024 ప్రదానం చేయడం జరుగుతుంది.

## ఏపీ బ్రాండ్ ఇమేజ్‌కు జీవం పోశారు : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ కు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ సమిష్టి కృషితో జీవం పోసారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన నాలుగు రోజులుగా దావోస్ లో జరిగిన ప్రపంచ పెట్టుబడుల సదస్సులో.. ముఖ్యమంత్రి, ఐటీ మంత్రి, కేంద్ర మంత్రులు, అధికారుల బృందం ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, అనువైన పరిస్థితులను వివరించి పెట్టుబడులను సాధించడంలో విజయం సాధించినట్లు చెప్పారు. ఐటీ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు నాడు.. వేడుకలకు దూరంగా రాష్ట్ర ప్రయోజనాలు, యువత భవిష్యత్తు కోసం దావోస్ సదస్సులో వరుస సమావేశాల్లో పాల్గొని తన నిబద్ధతను చాటుకున్నారన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన స్విస్ మెన్ సంస్థ రాష్ట్రంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని, ఓర్లికాన్ అడ్వాన్స్ కోటింగ్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయనుందని, ఏఐ సెంటర్ల ఏర్పాటుకు ఆసక్తి చూపించిందన్నారు. రాష్ట్రంలో రీసెర్చ్ టెక్స్ టైల్ యూనిట్ ఏర్పాటుకు స్విస్ టెక్స్ టైల్స్ ముందుకు రావడం, ప్రపంచం లోనే అతిపెద్ద సముద్రయాన రంగ సంస్థ మార్స్క్ ఏపీలో సముద్ర తీరం పట్ల ఆసక్తి చూపించిందన్నారు. ఆరోగ్య, విద్యా రంగాల్లో ఏపీని



అగ్రగామిగా మార్చేందుకు మిలిందా గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ తో ముఖ్యమంత్రి చర్చలు జరపడం, రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ డయాగ్నస్టిక్స్ నెలకొల్పేందుకు, కృత్రిమ మేధ వర్సిటీని ఏర్పాటు చేసేందుకు బిల్ గేట్స్ సమ్మతించడం జరిగిందన్నారు. మరోవైపు ప్రతిష్టాత్మకమైన కాగ్నిజెంట్ రాష్ట్రంలో కార్యకలాపాల ప్రారంభించేందుకు ఐటీ మంత్రి నారా లోకేష్ చేసిన కృషి ఫలించిందన్నారు. అపోలో టైర్స్, హెచ్ సిఎల్, హెకెన్, ఎజిలిటీ తదితర సంస్థలతో ఐటీ మంత్రి జరిపిన చర్చలు పలవంతంగా జరిగాయన్నారు. గడిచిన ఐదేళ్లలో జరిగిన ప్రతికూలతలను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించడం ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమనే విషయాన్ని దావోస్ సదస్సు నిరూపించిందని ఎమ్మెల్యే గురజాల చెప్పారు.

### కలెక్టర్ గారు స్పందించండి...

## ఎండి పుత్తూరు గ్రామంలో మెడలోతు నీటిలో కడసారి కష్టాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఏర్పేడు మండలం యండి పుత్తూరు గ్రామంలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించాలంటే చెప్పనలవి కాని కష్టాలని ఎండి పుత్తూరు గ్రామస్తులు వాపోతున్నారు. యండి పుత్తూరు గ్రామానికి స్మశానం కంటూ ఎటువంటి స్థలమూ లేదు. అనాదిగా గ్రామం పక్కనే ప్రవహిస్తున్న స్వర్ణముఖీ నది ఒడ్డున దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. రెండు కిలోమీటర్లు పంట పొలాల్లో పంటలు తోక్కుకుంటూ స్వర్ణముకి నదిలో దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల వర్షాలకు నదిలో నీటి



ప్రవాహం అధికమై నదిదాటుటకు అనుకూలంగా లేకున్నది. గ్రామంలో గురువారం చింత పుట్టాలమ్మ(98 సంవత్సరాలు) మరణించారు. శుక్రవారం ఉదయం దహనక్రియలు నిర్వహించుటకు స్వర్ణముఖి నదీ వద్దకు వెళ్లగా అవతల ఒడ్డుకు మెడలోతు నీటి ప్రవాహంలో వెళ్లలేక నానా ఇబ్బందులు పడి ఎలాగోలాగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు కనీసం దాయాదులు కూడ అవతలి ఒడ్డుకు వెళ్లలేక ఇవతలే చేరుకుని చివరి చూపుచూసుకొని గుప్పెడు మట్టి వేయుటకు నోచుకోలేని దుస్థితి ఏర్పడిందని బాధపడుతూ ఉన్నారు. మాగ్రామానికెప్పుడు ఈ స్మశాన కష్టాలు ఎప్పుడు తీరుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామంలో వర్షాకాలంలో నీటి ప్రవాహం ఉన్నపుడు ఎవరైనా చనిపోతే నదీ ప్రవాహంలో వదిలే పరిస్థితి వస్తుందని ఆ కాలంలో మరణాలు సంభవించకూడదని దేవుళ్లని ప్రార్థిస్తామని గ్రామస్తులు తమ బాధను తెలిపారు. జిల్లా కలెక్టర్. రెవెన్యూ అధికారులు స్పందించి ఎండి పుత్తూరు గ్రామ స్మశాన సమస్యను పరిష్కరించి చివరి మజిలీ కష్టాల నుండి విముక్తి కలిగించాలని గ్రామస్తులు తమ ఆవేదనను తెలియపరిచారు.

## అత్యాచార ఘటనలను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తుంది : ఎంపీ దగ్గుమళ్ళ

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** అత్యాచార ఘటనలను కూటమి ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంటుందని.., బాధితులకు బాసటగా నిలుస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలోని నగరి మండలం కావేటి పురం దళితవాడలో లైంగిక వేధింపులకు గురైన మూడన్నరేళ్ళ చిన్నారిని.., శుక్రవారం తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పరామర్శించారు. పసిపాప ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే చిన్నారి పై జరిగిన లైంగిక వేధింపులకు దారితీసిన అంశాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.అంతేకాకుండా నగరి డిఎస్పీ అజీజ్తో సమావేశమై.. చిన్నారి పై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని.., బాధితులకు అండగా నిలవాలని, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



## రోడ్డు డివైడర్లలో అవకతవకలు!

**- అప్పటి ప్రభుత్వంలో వైకాపా నాయకుల కక్కుర్తి**
**- మున్సిపాలిటీ నిధులు లక్షల రూపాయలు స్వహా**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో గత వైయస్సార్ పార్టీ ఏలుబడి ప్రభుత్వంలో శ్రీకాళహస్తి స్వర్ణముఖి నది రామసేతు వంతెన నుండి ఏపీ సీడ్స్ ఆర్చి వరకు రోడ్డు మధ్యలో డివైడర్లు ఎన్ని సార్లు చెట్లు నాటిన పచ్చదనం రాకపోవడం. ఎండి పోవడం జరుగుతున్నది. శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘం ఆ మట్టిని తొలగించి డివైడర్ లొ కొత్త మట్టి ఎరువులు వేసిన పచ్చదనం రాకపోవడం చెప్పుకోదగ్గ విషయం. ఈ రోడ్డు మధ్యలో డివైడర్లు నాసిరకంగా చేసి లక్ష రూపాయలు దిగమింగారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దానిని నిపుణులు ద్వారా డివైడర్ లు తనిఖీలు చూపించగా ఆ డివైడర్ లో గతంలో ఉన్న చిన్న డివైడర్ ను తీసివేయకుండా దానిపైనే డివైడర్ కట్టి మట్టి వేయడంతో చెట్టుకి సంబంధించిన వేర్లు ఆ సిమెంట్ డివైడర్ కి అడ్డు కోవడంతో చెట్లు పెరగకపోతున్నాయని నిపుణులు తెలిపారు. డివైడర్ ను ఒకవైపు తొలగించి కింద ఉన్న చిన్న డివైడర్ జెసిబి సహాయంతో తీసివేసి అక్కడ ఎరువు మట్టితో చెట్టుకి పౌష్టిక పోషణ లభించే విధంగా నూతన డివైడర్ లు ఏర్పాటు చేసి, పచ్చదనాన్ని పెంపొందించే విధంగా శ్రీకాళహస్తి పట్టణంలో పచ్చదనం పెంపొందించేందుకు నేడు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణం మున్సిపాలిటీ అధికారులు కార్యాచరణ చేపడుతున్నారు.



## రిజర్వు చేయబడిన మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా పూర్తి

**- జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలోని కల్లు గీత కార్మికులకు ఉప కులాల ప్రాతిపాదికన రిజర్వు చేయబడిన మద్యం షాపుల కేటాయింపును ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత, ఉప కులాల ప్రతి నిధుల సమక్షంలో పారదర్శకంగా పూర్తి చేయడమైనదని జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నందు ప్రభుత్వం వారు ఎక్సైజ్ శాఖ ద్వారా కల్లు గీత కార్మికులకు ఉప కులాల ( గౌడ , గౌడు, ఈడిగ, గౌండ్ల) ప్రాతిపాదికన రిజర్వు చేయబడిన మద్యం షాప్ ల కేటాయింపు లాటరీ ప్రక్రియను గీత, ఉప కులాల ప్రతినిధుల సమక్షంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిర్వహించడం జరిగింది. ఇందులో కల్లు గీత కార్మి కుల ఉప కులాలకు తిరుపతి జిల్లాలో 23 మద్యం షాపులు ప్రభుత్వం రిజర్వ్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మద్యం షాపులను సదరు గీత కులాలకు లాటరీ పద్ధతి ద్వారా జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ అందరి సమక్షంలో జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కేటాయించడం జరిగింది. ఇందులో గౌడ్ కులానికి 3, ఈడిగ కులానికి 15,



గౌడ కులానికి 2, గౌండ్ల కులానికి 3 మద్యం షాపులను లాటరీ పద్ధతిలో కేటాయించడం జరిగింది. ఇందులో నగరపాలక సంస్థ పరిధిలో 1, మున్సిపాలిటీ పరిధిలో 6, మిగిలినవి 16 మండలాలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా విజయ శేఖర్, జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నాగ మల్లేశ్వర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి చంద్ర శేఖర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బందులు ఉండకూడదు : ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** చదువుకునే విద్యార్థులకు ఇబ్బందులు ఉండకూడదని ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. నూతన విద్యా విధానం ప్రకారం విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేపట్టనున్న మోడల్ పాఠశాలల ఏర్పాటు పటిష్టంగా జరగాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం రూపొందించిన కొత్త విధానం పై నియోజకవర్గంలోని ఎంఈఓలతో ఆయన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య, హాజరు శాతంతో పాటు మోడల్ పాఠశాలల ఏర్పాటుకు అవకాశం ఉన్న పాఠశాలల వివరాలను ఆయన ఎంఈఓలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం, తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత రాకుండా అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. ఇష్టానుసారం అధికారులు చర్యలు చేపడితే డ్రాపౌట్స్ పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి పటిష్టంగా నిర్వహించాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఎంఈఓలు చొరవ చూపాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పలమనేరు, పెద్దపంజాణి, గంగవరం, బైరెడ్డిపల్లి, వి కోట, ఎంఈఓలు లీలారాణి, గోపాల్ రెడ్డి, తులసిరాం, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, చంద్రశేఖర్, మురుగేష్ పాల్గొన్నారు.



## పాఠశాలలో సామాజిక తనిఖీ

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులు గా డి.పి.ఆర్ శివకుమార్ ఆద్వర్యంలో గ్రామసభ నిర్వహించి, తల్లిదండ్రుల నుండి సమాచార సేకరణ చేయడం జరిగిందని,మౌలిక వసతులు,పరిపాలన, ఆర్థిక పరమైనఅంశాలు, భద్రత, రక్షణ, వృత్తివిద్య, డొక్కాసీతమ్మ మద్యాహ్న భోజన పథకము,పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల పరివేక్షణ మొదలగు అంశాలను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తపరచినారని, తనిఖీ బృందం నివేదికను తయారు చేసి గ్రామసభలో చర్చించడం జరిగిందని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు జిల్లా విద్యా శిక్షణ సంస్థలో డిజిటల్ బోధనపై శిక్షణ తరగతులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** నగరంలో ఉన్న జిల్లా విద్య శిక్షణ సంస్థ డైట్ లో శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా విద్యాశిక్షణ సంస్థ డైట్ కార్వేటి నగరం నందు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఎంపిక చేసిన ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు వందమందికి తరగతిగది బోధనలో డిజిటల్ వనరుల వినియోగం అనే అంశంపై ఒకరోజు ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరుగుతోంది. డైట్ ప్రిన్సిపల్ శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలకు నారాయణ పాఠశాల విద్యార్థి



**కుప్పం, మేజర్‌న్యూస్:** జిల్లా స్థాయిలో జరిగిన హాకీ క్రీడలలో కుప్పం నారాయణ పాఠశాల విద్యార్థిని 27,28,29 తేదీలలో అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ విజేయ్ కుమార్ తెలిపారు. ఇందులో ఎనిమిదో తరగతి చదువుతున్న కె. నవనీత విద్యార్థిని అండర్ -14 విభాగంలో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలకు ఎంపికైనట్లు పిఈటి విజయ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినిని నారాయణ పాఠశాల ఎ.జీ.ఎమ్ కొండలరావు, జిల్లా నారాయణ పాఠశాల ఎజిఎం పణి కుమార్,ఆర్ ఐ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీకాంత్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఎజిఎం బాలకృష్ణ, ఎఓ నరేష్, ఏడీ ప్రదీప్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 1200 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కమిషనర్ శ్రీనివాసాచారి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా కార్వేటి నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ టేషన్ పరిధిలోని ఎస్ఆర్ పురం మండలం. చిన్నతయురు దళితవాడకు దక్షిణం ఎల్లంపల్లి గ్రామమునకు ఉత్తరం సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో గల పెద్ద కాలువ వంకలో నాటు సారాయి తయారు చేయుటకు పనికి వచ్చు బెల్లపు ఊట 200 లీటర్లు పరిమాణం గల ప్లాస్టిక్ డ్రమ్ములలో సుమారు ఆరు డ్రమ్ములలో 1200 లీటర్లు బెల్లపు ఊట ఉండినది సదరవుటను నశింపచేయడమైనది మరియు 40 లీటర్ల నాటు సారాయిని తదుపరి విచారణ నిమిత్తం . కార్వేటి నగరం ప్రోవిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారికి సీజ్ చేసి అప్పగించడం అయినది. సదరు దాడులలో చిత్తూరు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్. ముని సుందరం. రామచంద్రయ్య. సురేంద్ర బాబు. విజయ్ కుమార్. గీత. పాల్గొన్నారు... ఇకపై గ్రామాలలో నాటు సారా తయారీ, నాటు సారాయి అమ్మకాలు జరపరాదని హెచ్చరించారు.



## తిరుమల వెంకన్న సేవలో ఎమ్మెల్యే దంపతులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. ఆయన సతీమణి బొజ్జల రిషితా రెడ్డి. శ్రీకాళహస్తి తెలుగుదేశం నాయకులు నాగమల్లి దుర్గాప్రసాద్. బాలాజీ రెడ్డి. నాగమల్లి వినయ్. తదితరులు శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

## మాజీ ఎంపీ నెలవలను కలిసిన వేలూరు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యంను మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కె.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వేలూరు కళ్యాణ్ రెడ్డి నెల్లూరులోని ఓ హెూటల్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మండలంలో జరుగుతున్న పలు రాజకీయ విషయాలను వారితో చర్చించారు.



## గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తాం

**- సర్పంచ్ డి.వి. రమణ**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం సాయినగర్ గ్రామపంచాయతీలో శుక్రవారం సాయినగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ డి.వి. రమణ అధ్యక్షతన లిగ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలి మీద గ్రామ సభ నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీని అన్నీ రంగాలలో అభివృద్ధి పథంలో పయనింప చేయడమే ధ్యేయంగా, సాయినగర్ గ్రామపంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఇంకా పంచాయతీని అభివృద్ధి వైపు నడిపించడానికి కావలసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఓవర్ హెడ్ ట్యాంక్, నీటి సంపు, నీటి పైప్ లైన్లు , మొదలగు పనులను గుర్తించామని , ఈ పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సహకారంతో పూర్తి చేస్తామని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి టి. శ్రీలేఖ మాట్లాడుతూ పంచాయతీకి అభివృద్ధి ప్రణాళిక యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, పాఠశాల సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొని గ్రామపంచాయతీ ప్రణాళికను తయారు చేయడంలో సూచనలు తెలియజేశారు. 10 కోట్ల రూపాయల విలువ గల వివిధ పనులను గుర్తించి గ్రామ సభలో ఆమోదించారు.




## బాలికల పాఠశాలలో బేటి బచావో బేటి పడావో

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** స్త్రీ శిశు సంక్షేమ శాఖ మిషన్ వాత్సల్య రాస్ చైల్డ్ ఫండ్ సంయుక్త ఆధ్వర్యంలో రేణిగుంట మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముందుగా పిల్లలతో ర్యాలీ, మానవహార కార్యక్రమం చేపట్టారు. అనంతరం రేణిగుంట బాలికల ఉన్నత పాఠశాలలో చేపట్టిన కార్యక్రమంలో డిసిపిఓ శివశంకర్ మాట్లాడుతూ బాలికల విద్యా బాలికలపై జరిపే దూషణలు, పిల్లల రక్షణ కోసం పనిచేస్తున్నటువంటి వ్యవస్థల గురించి వివరించారు. బాలికలు పోషకాహారంతో పాటు మంచి విద్యను అందుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజానికి దోహద పడగలరని సూచించారు. రాస్ బాలాజీ బాలవికాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లలకు ఉన్నటువంటి హక్కుల గురించి మరియు చదువుకోవడానికి ప్రభుత్వ పథకాల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో సమాజంలో ఆడపిల్లలపై జరిగే దూషణల గురించి వివరిస్తూ ప్రతిక్షణం అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదుర్కొన్నప్పుడు తప్పకుండా పెద్దలకు తెలియపరచాలని అవగాహన కల్పించారు. ఆడపిల్లలపై ఏదైనా అరాచకాలు జరిగే క్రమంలో దాన్ని ధైర్యం ఎదుర్కోవాలని అటువంటి సందర్భాల్లో విషయాలను దాచి పెట్టకుండా పెద్దలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు విష్ణు వర్ధిని మాట్లాడుతూ అమ్మాయిలు క్రమశిక్షణతో ఉన్నప్పుడే చదువుతోపాటు మంచి నడవడిక అలవాటు అవుతుందని కుటుంబానికి, సమాజానికి, దేశానికి మంచి పేరు తీసుకు రాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతలక్ష్మి, వెంకటరమణ, రవికుమార్, మహిళా పోలీసులు పూర్ణిమ నాగమణి , రాస్ కోఆర్డినేటర్లు భారతి , శైలజ,నాగేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఏర్పేడులో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో పాపా నాయుడు పేట జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్స వం ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ మండల కోఆర్డినేటర్ సుభాష్ మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న వివక్ష, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, వారి సాధికారతను గురించి అవగాహన కల్పించడం కోసం 2008 వ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. తల్లి గర్భం నుంచే బాలికలు వివక్షాన్ని ఎదుర్కొంటున్నారు. పోషకాహారం విషయంలో, విద్య, ఉపాధి అవకాశాలలో ఆడవారి పట్ల సమాజంలో చులకన భావం ఉంది. వీటన్నింటినీ నిర్మూలించాలంటే బాలికల విద్యను ప్రోత్సహించాలి. కేవలం బాలికల విద్య ద్వారా మాత్రమే సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలను, వారిపై జరుగుతున్న అఘాయిత్యాలను, వివక్షను అరికట్టవచ్చు. వారికి సమాన అవకాశాలు కల్పిస్తే ఎంతటి ఘన విజయాలను సాధించగలరో అనేక ఉదాహరణలు మనం చూడవచ్చు. పాపా నాయుడుపేట జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ ఆడపిల్లను చదవనిద్దాం ఎదగనిద్దాం అని అన్నారు. ఐసిడి ఎస్ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. జూనియర్ కాలేజీ లెక్చరర్ ఉమా బాలికలకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. బాలికలు ఉన్నత స్థానాలకు ఎదగాలని, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, యుక్త వయసులో ఎలాంటి ఆకర్షణలకులోను కారాదని తెలియజేశారు. అనంతరం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ సిబ్బంది సుమలత రాజేశ్వరి, హెల్త్ సిబ్బంది ఉష, అంగనవాడి టీచర్స్ శారదమ్మ, శంషాద్. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వనజ హాజరవడం జరిగింది.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** భారతీయ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను వెలుగులోకి తీసుకురావడానికి జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించుకుంటారు. ఈ సందర్భంగా చౌడేపల్లి, పుదిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేరువేరుగా నిర్వహించిన జాతీయ బాలికాదినోత్సం లో భాగంగా ఎసిడిపిఓ అమరజ్యోతి మాట్లాడుతూ ఆడపిల్ల ఇంట్లో పుడితే ఒకప్పుడు ఆనందించే వారు కాదు, మూతి ముడుచుకుని పక్కకి వెళ్లిపోయారు. చూసేందుకు కూడా ఇష్టపడని సమాజం ఉండేదని. ఇప్పుడు కాలం మారుతూ వస్తోంది. ఆడపిల్లలు కూడా చదువులో, ఉద్యోగాల్లో రాణిస్తున్నారని. వారు కూడా మగవారితో సమానంగా పనిచేయగలుగుతున్నారు. వారికి కావాల్సిందల్లా కాసింత మద్దతు. ఆ మద్దతును తొలిగా ఇవ్వాల్సింది తల్లిదండ్రులే నని, కొడుకుతో సమానంగా కూతురుని చదివించి ఉద్యోగానికి పంపించే తల్లిదండ్రులనే ఇప్పుడు ప్రతి ఆడపిల్ల కోరుకుంటుంది. కానీ ఇప్పటికీ ఆడపిల్లల్ని చదివిస్తున్నా ఉద్యోగానికి పంపకుండా పెళ్లి చేసే తల్లిదండ్రులు ఇంకా ఉన్నారు. ప్రతి అమ్మాయిని గౌరవంగా చూడటం, వారికి విద్యను అందించడం, వారి ఆరోగ్యం, శ్రేయస్సుపై దృష్టి సారించి, వారు అభివృద్ధి చెందడానికి సమాన అవకాశాలను కల్పించేలా చేయమని చెప్పేందుకే ఈ ప్రత్యేక దినోత్సవం. లింగ అసమానత, విద్యకు పరిమిత ప్రాప్యత, అధిక డ్రాపవుట్ రేట్లు, బాల్య వివాహాలు, లింగ ఆధారిత హింస కొనసాగుతున్న దేశంలో, ఈ చొరవ చాలా ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారిణి తిరుమలమ్మ, సూపర్ వైజర్ రమాదేవి, ఉపాధ్యాయురాళ్ళు భారతి, సుమిత్ర, అంగన్ వాడి కార్యకర్తలు, యం.యస్.కే లు ప్రభావతి, సుభాషినిలు పాల్గొన్నారు. అలానే పుదిపట్లలో హెడ్ మిస్ట్రస్ పద్మజ, సూపర్ వైజర్ సులోచనా, యం.యస్.కే పద్మావతి, అంగన్ వాడి కార్యకర్త చంద్రావతి, పాఠశాల మహిళా ఉపాధ్యాయురాళ్ళు, బాలికలు పాల్గొన్నారు.





## ట్రైబల్ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన హరి చౌహాన్ నాయక్



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** ట్రైబల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ మూడవత్ మల్లికార్జున్ నాయక్‌ను గిరిజన నాయకులు హరి చౌహాన్ నాయక్ కలిసి గిరిజన గురించి, గిరిజన సమస్యల పైన వారి దృష్టికి తీసు కెళ్లడం జరిగింది. అలాగే గిరిజన కార్పొ రేషన్ ద్వారా గిరిజనులకి రుణాలు అంద జేయాలని గిరిజనులు చాలా సంవత్సరాల నుంచి వెనకబడి ఉన్నారని , వారికి ప్రోత్సకాలు అందించాలని, గతంలో నిలిచిపోయిన సంక్షేమ పథకాలను పునరుద్ధించాలని సెక్రెటరీకి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దారు నాయక్, డాక్టర్ బాలాజీ నాయక్, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్లు మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఇనగలూరులో పశు వైద్యశిబిరాలు



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇనగ లూరు గ్రామం నందు జరిగిన పశు ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెంచయ్య నాయుడు ఈ పశు వైద్య శిబిరంను పాడి రైతులందరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా గ్రంథాల య సంస్థల ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం నగరం లోని స్థానిక ఏపీ ఎన్జీవో హోం నందు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా నాదెండ్ల బాబ్జీ వ్యవహరించగా, ఎన్నిక పరిశీలకులుగా ఏపీఎన్జీవో సంఘం అధ్యక్షులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాఘవులు కార్యదర్శి రఘు హాజరయ్యారు. నిర్దిష్ట సమయంలో ఏడు పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో అందరినీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నూతన కార్యవర్గంలో జిల్లా అధ్యక్షుడిగా తాళ్ళ రవీంద్ర బాబు , జిల్లా ప్రధాన కార్యదర్శిగా మోదె తులసి నాయక్, ఉపాధ్యక్షులు బి.చంద్ర శేఖర్ నాయక్, సహాయ కార్యదర్శి ఎండి వహబ్, కోశాధికారి అమర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీ, విజయ్ ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని ఏపీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు రాఘవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు అభినందించే వారిచ్చే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లోని ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత కేసులో ఐదుగురు నిందితులకు రిమాండ్

**పిచ్చాటూరు మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 400 గ్రాముల గంజాయి పట్టివేత కేసులో ఐదుగురు నిందితులను రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు నిందితుల వివరాలను ఎస్ఐ వివరించారు. పిచ్చాటూరు మండలం హెచ్‌డబ్బ్యు, వెంగలతూర్‌కు చెందిన ఎన్.లావెన్స్, హానస్ట్ రాజ్, తిరువళ్లూరు జిల్లా ఉత్తుకోట తాలూకా, వెల్లకుట్టై గ్రామం అరిసానా కాలనీకి చెందిన ఎం.చిన్నమణి, తిరువళ్లూరు జిల్లా అమ్మంబాక్కం తాలూకా, సీతంజేరి గ్రామానికి చెందిన సతీష్ కుమార్, తిరువళ్లూరు జిల్లా, అమ్మంబాక్కం తాలూకా, పెన్నలూరుపేట, తలియార్ వీధికి చెందిన శరత్‌లుగా గుర్తించారు.

## బాల్య వివాహాలపై అవగాహన



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుపల్లి, కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు పావని, రేవతి లు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరపడం వలన కలిగే అనర్థాలు, లింగ వివక్షత వంటి అంశాల గురించి చెప్పారు. కుప్పం బాదూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజన కుమారి మాట్లాడుతూ నాణ్యమైన విద్య, ఉపాధి, మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు జీఎంఎస్కే లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పాఠశాలలో సామాజిక తనిఖీ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కడపల్లి వద్దనున్న కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. సమగ్ర శిక్ష అభియాన్, పియం పోషణ సామాజిక తనిఖీ ప్రతినిధి శోభ రాణి పాఠశాలల్లో మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు, డొక్కసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమగ్ర తనిఖీ నిర్వహించి విద్యార్థినిల తల్లిదండ్రుల అభిప్రాయాలు, ఫిర్యాదులు స్వీకరించుటకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తరగతి గదుల కొరత, మరుగుదొడ్ల అపరిశు భ్రత, భోజనంలో నాణ్యతలోపం, ఉపాధ్యాయుల మధ్య సమన్వయ లోపం, రికార్డుల నిర్వహణ లోపం కొట్టొచ్చినట్లు బహిర్గతమైంది. లోపాలను సవరించుకుని విద్యార్థుల ఉత్తమ విద్యా బోధనకు కృషి చేయాలని తల్లిదండ్రులు కోరారు. ఈ సమావేశంలో సామాజిక తనిఖీ అధికారిని శోభారాణి, ప్రధానోపాధ్యాయులు జమున, ఎస్ఎంసి చైర్మన్ సునీత పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సైబర్ నేరగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** సైబర్ నేరగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ, జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం పేర్కొన్నారు. అందులో భాగంగా శు క్రవారం పలమనేర్ పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయము నందు పార్థసారధి అధ్యక్షతన సైబర్ నేరాల విషయంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి మణి మాట్లాడుతూ ప్రస్తుతం రకరకాల సైబర్ నేరగాళ్లు తయారైనారని వారి పట్ల అప్రమత్తంగా ఉండి అకౌంట్లో ఉన్న డబ్బులను కాపాడుకోవడానికి ప్రయత్నం చేయాలన్నారు. డివి మునిరత్నం, పార్థసారధి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లను అరికట్టడానికి పోలీస్ యంత్రాంగం పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని వారి సలహాలు ఎప్పటికప్పుడు పాటించి ప్రజల నగదుకు భద్రత కల్పించుకోవాలని కోరారు. ఏ అగాంతకుడి నుంచి ఫోన్ వచ్చినా స్పందించకూడదని ఓటిపి చెప్పమని బ్రతిమలాడిన చెప్పకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ విధంగా మరి కొంతమంది నేరగాళ్లు గిఫ్టు వచ్చాయని, బ్యాంకు లోన్లు వచ్చాయని, డబ్బు సులభముగా సంపాదించవచ్చని ఇలా రకరకాల ఆశలు చూపి అకౌంట్లో డబ్బు లుస్వాహా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికే అనేకమంది సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి కోట్లాది రూపాయలు పోగొట్టుకున్న సందర్భాలు కోకొల్లలంగా ఉన్నాయన్నారు. మరి కొంతమంది వెయ్యి రూపాయలు చెల్లిస్తే పదివేల రూపాయలు అకౌంట్లో జమవుతుందని ఆశ చూపి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి మాటలను నమ్మొద్దండని కోరారు. పట్టణ ,గ్రామీణ ప్రాంతాల్లో అనుమతులు లేని చిట్ ఫండ్స్, చీటీలు నిర్వాహకులు పట్ల జాగ్రత్తలు పాటించి మోసపోకుండా ఉండాలని అలాంటి వారి వివరాలు పోలీసులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్, సరస్వతి, బుజ్జి, గుర్రం సుబ్రహ్మణ్యం, గంగిరెడ్డి, శ్రీనివాసులు, ఆనంద్, రమణ, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో బాలికల దినోత్సవం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సమాజంలో లింగ సమానత్వాన్ని పెంపొందించడానికి వీలుగా జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత చెప్పారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజంలో బాలికల హక్కులు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడానికి జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రతియేటా జనవరి 24వ తేదీ నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. బాల్యవివాహాలు, లింగపక్షపాతం, విద్య లేమితో సహా భారతదేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలు, సవాళ్ల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఐ ఈ కార్యక్రమములో మహిళా సాధికార అధ్యక్షురాలు జి.హెన్నా,వైస్ ప్రిన్సిపాల్ జి.శామ్యూల్ అరవింద్, ఐక్యూఏసి సమన్వయ కర్త డాక్టర్ హరిప్రసాద్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు రారాజు డ్రైవర్ : డిపిటిఓ నరసింహులు



తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్: ఏ రోడ్డులోనైనా ఆ రోడ్డుకు రారాజు.. వాహనాన్ని నడిపే డ్రైవర్ కాబట్టి అతనిని మనమందరం గౌరవించు కోవాలని ఏపీఎస్ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) జి.నరసింహులు ఆర్టీసీ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈనెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని ప్రతి ఆర్టీసీ డిపో నందు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం విధితమే.ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్టీసీ సెంట్రల్ బస్ స్టేషన్ నందు "డ్రైవర్ల రోజు"ను పురస్కరించుకుని ప్రతి డ్రైవర్ కు ఒక గులాబీ పువ్వు ఇచ్చి వారిని అభినందించాలని ప్రతి డిపో మేనేజర్ ను డిపిటిఓ నరసింహులు ఆదేశించడం జరిగింది. ఇందులో భాగంగా తిరుపతి ఆర్టీసీ డిపో నందు డిపిటిఓ అలాగే ఇంచార్జ్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పి.విశ్వనాధ్, తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజీ ప్రతి డ్రైవర్ను కలిసి వారికి ఒక గులాబీ పువ్వు ఇచ్చి ప్రశంసించడంతోపాటు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిటిఓ, డిప్యూటీ సిటిఎం, తిరుపతి డిపో మేనేజర్ లతోపాటు బస్ స్టేషన్ సూపర్వైజర్లు అలాగే ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికలు దినోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలికలు శ్రీకాళహస్తిలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న వివక్ష, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, వారి సాధికారతను గురించి అవగాహన కల్పించడం కోసం 2008 వ సంవత్సరం నుంచి ప్రతి సంవ త్సరం జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలను, వారిపై జరుగుతున్న అఘాయిత్యాలను, వివక్షను అరికట్టవచ్చు. వారికి సమాన అవకాశాలు కల్పిస్తే ఎంతటి ఘన విజయాలను సాధించగలరో అనేక ఉదాహరణలు మనం చూడవచ్చు. అంబేద్కర్ గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ మాట్లాడుతూ ఆడపిల్లను చదవనిద్దాం ఎదగనిద్దాం అని అన్నారు. ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అనంతరం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ ప్రభాకర్, సిబ్బంది రామచంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.



## తాళ్వాయిపాడు పున్నెపల్లి మధ్య బస్ బే నిర్మాణం చేపట్టాలి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తాళ్వాయిపాడు గ్రామానికి రెండు కిలోమీటర్ల పైగా దూరంలో బస్ బే నిర్మాణం వద్దంటూ శుక్రవారం పెళ్లకూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద తాళ్వాయిపాడు సమీప గ్రామస్తులు ధర్నా నిర్వహించి అనంతరం తాహసిల్దార్‌కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా కార్మిక సంఘం నేత చేపల వెంకటేశ్వర్లు ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ తాళ్వాయి పాడు గ్రామానికి రెండు కిలోమీటర్ల పైగా దూరంలో బస్ బె నిర్మాణం చేపట్టడం అధికారుల అవగాహన రహిత్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు తాళ్వాయిపాడు గ్రామానికి దూరంగా బస్ బె నిర్మాణం జరిగితే పొలాల్లోకివెళ్లే దారి కూడా లేకుండా పోతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు గ్రామానికి చివర బస్ బే నిర్మాణం వల్లకోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే అని ఆయన జిల్లా ఉన్నతాధికారుల తీరుపై నిప్పులు చెరిగారు హైవే ఇంజనీరింగ్ అధికారులు ఏమాత్రం అవగాహన లేకుండా ఇలాంటి డిజైన్లు రూపకల్పన చేయడంవారి అవివేకానికి నిదర్శమని తెలిపారు ఇలాంటి నిర్మాణాలు కాంట్రాక్టర్లకి కోట్లు రూపాయలు దిగమింగడానికేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు తాళ్వాయి పాడు, పున్నేపల్లి మధ్య బస్ బే నిర్మాణం చేపట్టాలని ఇక్కడ బస్ బే నిర్మాణం జరిగితే స్థానిక పరిశ్రమకు వెళ్లే కార్మికులకి కనూరు రాజుపాలెం, కారుమంచి వారి కండ్రిగ గ్రామాలకు రోడ్డు రవాణా సౌకర్యం మెరుగ్గా ఉంటుందని ఆయన తెలిపారు జిల్లా కలెక్టర్ హైవే అథారిటీ అధికారులు ఇకనైనా స్పందించి ఈ గ్రామాలకి అనుకూలంగా ఉండే ప్రదేశంలో బస్ బే నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. త్వరలో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులను కలుస్తామని ఆయన తెలిపారు అయినా మా డిమాండ్లు పరిష్కారం కాని పక్షంలో రోడ్డు దిగ్బంధనం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కే మధు జి శ్రీనివాసులు భాస్కర్ పెంచలయ్య చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# రథసప్తమికి సకాలంలో ఏర్పాట్లు పూర్తి: టీటీడీ ఈఓ



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో ఫిబ్రవరి 4న మినీ బ్రహ్మో త్సవం తరహాలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని టీటీడీ ఈఓ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శుక్రవారం అదనపు ఈఓ వెంకయ్యచౌదరితో కలిసి వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. భక్తులు గ్యాలరీలోకి ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఈఓ సూచించారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు సకాలంలో అన్నప్రసాదా లు, తాగునీరుఅందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. అనంతరం అధికారులతో కలిసి నాలుగు మాడ వీధుల్లో ఏర్పాట్లను టిటిడి ఈవో పరిశీలించారు.

**కొన్ని ముఖ్యాంశాలు:-** రథసప్తమి రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు ఏడు వాహనాలపై శ్రీ మలయప్ప స్వామి వారు ఊరేగుతూ భక్తులను ఆశీర్వదించనున్నారు. ప్రతి సంవత్సరం శుక్ల పక్ష సప్తమి తిథిలో సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో రథసప్తమిని ఘనంగా నిర్వహిస్తారు.

**వాహనం వివరాలు:-** ఉ.5.30 – 8 గం.ల వరకు (సూర్యోదయం 6.44 సూర్యప్రభ వాహనం, ఉ. 9–10 గంటల వరకు చిన్నశేష వాహనం, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12వరకు గరుడ వాహ నం, మధ్యాహ్నం 1 నుండి 2 వరకు హనుమంత వాహనం, మధ్యా హ్నం 2 నుండి 3 వరకు చక్రస్నానం , సాయంత్రం 4 నుండి 5 వరకు కల్పవృక్ష వాహనం, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనం.

**రథసప్తమి సందర్భంగా పలు సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు**

తిరుమలలో అన్ని ఆర్జిత సేవలు రద్దు. అష్టదళ పాద పద్మా రాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపా లంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ఎన్ఆర్ఐలు, చంటి బిడ్డల తల్లి దండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాలను రద్దు చేశారు.

తిరుపతిలో ఫిబ్రవరి 3–5 వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ చేయబడవు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనా లను రద్దు చేశారు. బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఫిబ్రవరి 3న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు ఉన్న భక్తులు వేచి ఉండకుండా ఉండేందుకు నిర్ణీత సమయంలో మాత్రమే వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్ద రిపోర్ట్ చేయాలని విజ్ఞప్తి. భక్తులకు అన్నప్రసా దం, తాగునీరు పంపిణీ, నిఘా, భద్రత, శ్రీవారి సేవకులు, పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలు, ఇంజనీరింగ్ పనులు తదితర అంశాలపై శాఖల వారీగా ఈఓ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్, టిటిడి సిఈ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.





## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

(మొదటిపేజీ తరువాయి)

పనితీరు మెరుగుపరుచుకునే విధానాన్నిఅనుసరించేలా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సబ్‌సెంటర్లు పీహెచ్‌సీలలో చిన్నపాటి మరమ్మత్తులను ప్రత్యేక డ్రైవ్ పెట్టి పూర్తి చేసుకోవాలని డిఎం అండ్ హెచ్‌ఓను ఆదేశించారు. జిల్లా లో పరిస్థితులను బట్టి ఏ ప్రాంతాలలో ఏ మందులు ఎక్కువ అవసరమో అందుకు అనుగుణంగా మందుల నిల్వలను ఉంచుకోనేలా ఏజెన్సీ వాళ్ళు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆస్పత్రులలో పరికరాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించాల న్నారు. ఆసుపత్రుల నుండి బయో మెడికల్ వేస్ట్‌ను పక్కాగా సేకరించి డిస్ పోజ్ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 459 మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌లు, 540 ఏఎన్ఎంలు, 1526 ఆశాలు ఉన్నారని, విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహణలో భాగంగా 76,629మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష లు నిర్వహించి 3,500 మందికి కంటి సమస్యలు గుర్తించి కళ్లజోళ్లు పంపిణీ చేశామని కలెక్టర్ వైద్యఆరోగ్యశాఖ కమిషనర్‌కు వివరించారు. జిల్లాలో 14 నవంబర్ 2024 నుండి 15 జనవరి 2025 వరకు 612 సచివాలయాల పరిధిలో ఎన్‌సిడి 3.0 సర్వే చేపట్టి ఇంటింటి సర్వే కింద 84,579 గృహాలలో సర్వే నిర్వహించమన్నారు. హైబిపి, మధుమేహం, నోరు, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఉన్న వారిని గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.సుధారాణి, డిసిహెచ్‌ఎస్ డా.ప్రభావతి, పిఆర్ ఎస్‌ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్‌టిఆర్ వైద్యసేవ కొఆర్డినేటర్ డా.సుదర్శన్, డిఐఓ హనుమంతరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

**అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలి : కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతిలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు ఈనెల 26న నిర్వహించ నున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్, తుడ ఉపాధ్య క్షులు ఎన్.మౌర్య శుక్రవారం ఉదయం పరిశీలిం చారు. నగరపాలక సంస్థ, తుడ సంయుక్తంగా పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఏర్పాట్లు అన్ని పక్కాగా చేయాలని ఇంజి నీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు బాగా చేయాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ను ఆదేశించారు. పెరేడ్ గ్రౌండ్‌కు వచ్చే అధికారులు, సిబ్బందికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కమిషనర్ వెంట తుడ, నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్లు కృష్ణారెడ్డి, శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, తుడ ఈ.ఈ. రవీంద్ర, డి.ఈ. మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

# అన్నదాతల వర్రీ..

(మొదటిపేజీ తరువాయి)

రైతుల కష్టానికి తగ్గ ఫలితం దక్కలేదు. ఈ ఏడాది ప్రకృతి కూడా అన్నదాతకు సహకరించకపోవడంతో కేవలం 20 నుండి 25 బస్తాల (70 నుండి 75 కేజీల) వరకే దిగుబడి వచ్చింది. ఇదే గతంలో 30 నుండి 35 బస్తాల వరకు దిగుబడి వచ్చేదని, ఇప్పుడు దిగుబడి తక్కువ రావడమే కాకుండా గత ఏడాదితో పోలిస్తే గిట్టుబాటు ధర కూడా భారీగా తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి దాపురించింది.

**ప్రభుత్వమే ఆదుకోవాలి.. అన్నదాతల మొర..**

పెరిగిన పెట్టుబడి ఖర్చులు.. తగ్గిన దిగుబడి.. ఏమాత్రం ఒడ్డున పడే లేని గిట్టుబాటు ధరల నేపథ్యంలో ప్రభుత్వమే తమను ఆదుకోవా లని అన్న దాతలు మొర పెట్టుకుంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయక పోతే ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో దళారుల చేతుల్లో దోపిడీకి గురవుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ప్రభుత్వం అన్న దాతల మొరను ఆలకిస్తుందా..?

జిలకర రకం వరి గతేడాది రూ.2వేలు పలకగా 2025 సంవత్సరంలో జిలకర వరి రకం ధర 1550కు పడిపోయింది.

ఆర్ఎన్ఆర్ రకం బియ్యం ధరలు 2024లో రూ.2200 ఉండగా ప్రస్తుతం 2025 సంవత్సరంలో 1550 మాత్రమే పలుకుతున్నాయి.

బుద్దలు రకం బియ్యం 2024లో రూ.1600 ఉండగా.. 2025లో రూ.1400కు పడిపోయాయి.

కేవీఎం 16.38 రకం వరి బియ్యం 2024లో రూ.1900 నుండి రూ.2000 ఉండగా 2025లో రూ.1450 లేదా రూ.1500 మధ్య పలుకుతున్నాయి.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీలో వలసలు కొనసాగుతున్నాయి. తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు సూచనలతో కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా శ్రీకాళహస్తి మండలం జగ్గరాజుపల్లి గ్రామం యువకులు యానాది నవీన్, ముద్దమూడి గ్రామం నాయకులు మేక పిల్ల లోకేష్, ఎం వెంకటేశ్వరరావు, పవన వారి కండ్రిగ గ్రామ నాయకులు చింతా సుబ్రహ్మణ్యం యాదవ్ నేడు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాబోవు రోజుల్లో విజయం తథ్యమని, కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవానికి ప్రతి ఒక్కరూ నడుంబిగించి కష్టపడాలని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు చేరువ అవ్వాలని. పార్టీలో చేరిన శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

## ఆత్మీయ పవార్ ఇంట్లో ఆతిథ్య ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణ మాజీ మున్సిపల్, శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం చైర్మన్ దివంగత శాంతారాం జె.పవార్ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం ఆత్మీయ ఆతిథ్యాన్ని స్వీకరించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనం అనంతరం శాంతారాం జె. పవార్ ఇంట్లో అల్పాహారం తీసుకొని, కాసేపు కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. శాంతారాం జె. పవార్ తో తనకు వున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. రాజకీయాలు అతీతంగా పవార్ తనకు చిరకాల మిత్రుడని, ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం పివిఆర్ గ్రూప్ డైరెక్టర్స్ జనార్దన్ రావు జె.పవార్, పరమేశ్వర రావు వి.పవార్, జి.వి. రమణమూర్తి స్వామి, పదోల్కర్ మహేశ్వర రావు, టిటిడి రమణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మా భూములు మాకు ఇప్పించండి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పూర్వీకుల నుండి తమకు వంశపారిపర్యంగా వస్తున్న భూముల అగ్రవర్గాల నుండి తమ భూములను విడిపించాలని గంగిరెడ్డిపల్లి దళితులు శుక్రవారం తాసిల్దార్ వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గంగిరెడ్డిపల్లి రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెంబర్ 8/1 లో 4 నాలుగు ఎకరాల 76 సెంట్లు వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటున్నారు. మా అందరి సమ్మతితో గ్రామం పెద్దలు నలుగురి పేరిట పట్టాదారు పాస్ పుస్తకాలు పొందుపరిచారు. కానీ కన్నయ్య వారసులు ఆ పొలాన్ని కొంత అగ్రవర్గాలకు అమ్మడానికి ప్రయత్నిస్తున్నారు. కావున ఉన్నతస్థాయి అధికారులు స్పందించి తమ భూములను తమకు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపి, కపిలేష్, రామచంద్రయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు . మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సిపిఎం రాష్ట్ర మహాసభలు నెల్లూరు నగరం వేదికగా ఫిబ్రవరి 1.2.3 తేదీల్లో సీపీఎం రాష్ట్ర 27 వ మహాసభల ను జయప్రదం చేయాలంటూ తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శుక్రవారం రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు భారీ ర్యాలీ అనంతరం గొప్ప బహిరంగ సభ ఉంటుందని నాగరాజు తెలిపారు. ఈ బహిరంగ సభకు పార్టీ ఆల్ ఇండియా పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ బేబీ, బీవీ రాఘవులు, బృందాకారత్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన, విధానాలపై చర్చించి భవిష్యత్తు ప్రజా పోరాటాలను రూపొందించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహా సభలకు కార్యకర్తలు, సానుభూతి పరులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, ఏరియా కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్, వెలివేంద్రం, గురునాథం, చుట్టు గురవయ్య, సంక్రాంతి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు భర్తీ చేయండి లేకుంటే గద్దె దిగండి

**- శ్రీ సిటీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి..**
**- ఏ ఐ వై ఎఫ్ మహాసభలో వక్తలు**



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేసి యువతకు ఉపాధి కల్పించాలని, ఉద్యోగం ఉపాధి లేక దేశం లో నిరుద్యోగ సమస్య రికార్డు స్థాయిలో పెరుగుతుందని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు విమర్శించారు. అఖిలభారత యువ జన సమాఖ్య ఏఐవైఎఫ్ తిరుపతి జిల్లా రెండవ మహాసభ శ్రీకాళహస్తిలో జరిగింది. శ్రీకాళహస్తి పట్టణంలో గాంధీ వీధి నుంచి అంబేద్కర్ భవన్‌కు వందలాది మంది యువజన కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. జిల్లా మహాసభ సందర్భంగా ఏఐవైఎఫ్ అరుణ పతాకాన్ని ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభకు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కాకపోవడంతో నిరుద్యోగం రికార్డు స్థాయిలో పెరుగుతుందని, దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడం నిర్ణయాన్ని విరమించుకొని యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించి భారతదేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేయాలని కోరారు. చదువుకున్న యువత ఉద్యోగ లేక వలసలు వెళ్తున్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ గవర్నమెంట్ నిరుద్యోగ సమస్య పరిష్కారం పట్ల ఏమాత్రం ఆలోచించడం లేదు అనేకసార్లు మంత్రివర్గ సమావేశాలు జరిగిన వాటిపై ఎందుకు చర్చించడం లేదన్నారు.

**రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేయాలి...**

రాష్ట్ర రాజధాని అమరావతి ఫ్రీ జోన్ చేసి అక్కడ భర్తీ చేసే ప్రభుత్వ ఉద్యోగాలలో 26 జిల్లాల నిరుద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని ఫ్రీ జోన్ చేయడం ద్వారానే అందరికీ లబ్ధి చేకూర్తుందని లేకపోతే వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాల నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. గతంలో హైదరాబాద్ రాజధాని ఫ్రీ జోన్ కావడం ద్వారా అందరికీ ఉద్యోగం అవకాశాలు దొరికాయి అని తెలిపారు.

**కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ద్వారానే యువతకు ఉపాధి....**

అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాలో కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత నిరుద్యోగులకు అత్యధికంగా ఉపాధి ఉద్యోగాలు వస్తాయని, నాలుగు సార్లు శంకుస్థాపన చేసిన అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం ఈ ప్రాంత ముఖ్యమంత్రి సైతం ఈ ప్రాంత నిరుద్యోగులను మోసం చేయడం తగదన్నారు. విభజన హామీల కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాట్లు లక్షంగా యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

**శ్రీ సిటీలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి....**

తిరుపతి జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో శ్రీ సిటీలో స్థానికులు ఉద్యోగాలు దొరకడం లేదని ఇతర ప్రాంతాల వాళ్లకు ఉద్యోగం ఉపాధి రావడం స్థానిక తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రభుత్వ రాయితీలతో సంస్థలు ఏర్పాటు చేయడం మంచి పరిణామ అయినప్పటికీ స్థానిక యువతకు ఉపాధి కల్పన ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**పోరాటా ఉధృతం చేయండి....**

**రామానాయుడు ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటలు ఉదృతం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు రామానాయుడు పిలుపునిచ్చారు. యువత కేవలం ఉపాధి ఉద్యోగాల కోసం కాకుండా ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించాలని కోరారు. దేశంలో రోజురోజుకీ మతోన్మాదం పెరిగిపోతుందని లౌకిక రాజ్య పరిరక్షణ కోసం యువతను చైతన్యవంతం చేసి రాజ్యాంగ పరిరక్షణకు ముందుకు సాగాలని కోరారు. ఈ మహా సభలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి గురువయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి ,జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఏఐవైఎఫ్ నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులుగా జయకృష్ణ (వెంకటగిరి) ఉపాధ్యక్షులుగా నాగరాజు (తిరుపతి) భాను చంద్ర (రేణిగుంట) నాగార్జున (సత్యవేడు) జిల్లా కార్యదర్శిగా ఎం రామకృష్ణ(తిరుపతి) జిల్లా సహాయ కార్యదర్శిగా మల్లికార్జున (శ్రీకాళహస్తి) పూర్ణచంద్ర (తిరుపతి)ప్రవీణ్ కుమార్ (తిరుపతి) కోశాధికారి సునీల్ వీరితోపాటు 27 మందిని కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు కత్తిరవి తెలిపారు.

# ఇంటిస్థలాలు చూపించని రెవెన్యూ యంత్రాంగం

**నగరి, మేజర్‌న్యూస్:** విజయపురం మండలంలోని కె.వి.పురం దళిత వాడలో జగన్ అన్న పేరుతో ఇచ్చిన ఇంటికి పట్టాలు.. కానీ ఇంటి స్థలాలు ఇంతవరకు చూపించని రెవెన్యూ యంత్రాంగం విజయపురం మండలంలో అర్హులైన పేదలందరికీ మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలి.సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్. రాష్ట్ర సమితి పిలుపుల భాగంగా విజయపురం మండలంలోని పేదలకు అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని కేవీపురం దళితవాడలో జగనన్న పట్టాలకు ఇచ్చిన వారికి ఇంటి స్థలాలు చూపించాలని కోరుతూ సిపిఐ మండల నాయకులు రవి ఏసు పాదం అధ్యక్షతన విజయపురం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ ఈరోజు విజయపురం మండలంలో ఉన్న పేదల ప్రజలకి ఎస్సీ ఎస్టీ బీసీలకు అర్హులైన పేదలకు అందరికీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన విధంగా మూడు సెంట్లు ఇంటి స్థలాల కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో కేవీపురం దళితవాడలో సుమారు 65 నుంచి 70 వరకు సర్వేనెంబర్ 183 జగనన్న పేరుతో ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ రెవెన్యూ అధికారులు ఇంటి స్థలాలను గుర్తించి వారికి లబ్ధిదారులకు కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు . విజయపురం మండలంలో ఉన్న రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే వారికి కేటాయించిన ఇంటి పట్టాలకు హద్దులు ఏర్పాటు చేసి ఇల్లులు నిర్మించాలని డిమాండ్ చేశారు. కె.వి. పురంలో జగనన్న పేరుతో ఇచ్చిన పట్టాలకు ఇంతవరకు స్థలం చూపించలేదు. కావున ఇప్పుడు స్థలము చూపించే విధంగా చర్యలు తీసుకుని ప్రస్తుతం ఇచ్చిన ఒక సెంటు బదులు మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించాలని, అధికారుల ఆ విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విజయపురం మండలానికి వచ్చిన నగిరి ఆర్టీవో దృష్టికి కె.వి.పురం ఇంటి స్థలాల విషయాన్ని తీసుకెళ్లడం జరిగింది . వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేసే విధంగా తొందరగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగింది. ధర్నా అనంతరం ఎమ్మార్వో గారికి వినతి పత్రంతోపాటు అర్హులైన వారికి ఇంటి స్థలాల కోసం మరియు కె.వి.పురం గ్రామానికి ఇచ్చిన జగనన్న పట్టాలకు స్థలం చూపించాలని కోరుతూ వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు రవి ఏసు పాదం నాయకులు జయలలితా శారద నందిని సోకమ్మ చిన్నమ్మ మునివేలు రాజేష్ హరీష్ మహిళలు పాల్గొన్నారు.



## సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర పిలుపు మేరకు శుక్రవారం శ్రీకాళహస్తి సివిల్ సప్లై పాయింట్ లో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అయ్యప్ప మాట్లాడుతూ కూలి రేట్లు పెంచి జీవోను విడుదల చేయాలని పని బిల్లు ప్రతినెల 10 వతేదీ లోపు హమాలీల అకౌంట్లో వేయాలని. పని నుండి మానుకున్న వారికి పిఎఫ్ డబ్బులు క్లెయిమ్లు వెంటనే ఇప్పించాలని. ఈఎస్ఐ అమలకు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని కోరారు. హమాలీ కూలి రేట్లు పెంచి జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు జన మాల గురవయ్య. పట్టణ కార్యదర్శి రొద్ద గోపి ,శివకుమార్, చారుశీల, గోడౌన్ మేస్త్రి గిరి, రుక్కు బాబు రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# యుతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు రూపొందించండి

– నైపుణ్యాభివృద్ధి, సంకల్ప ఫండ్స్ ప్రణాళికను తయారు చేయండి
– జిల్లా కలెక్టర్, డా.ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంకల్ప ఫండ్స్, ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా వృత్తి నైపుణ్య అభివృద్ధి కమిటీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు జిల్లా నైపుణ్య అభివృద్ధి, సంకల్ప ఫండ్స్ మరియు ఇతర ప్రాజెక్టులు కార్యాచరణ ప్రణాళికల గురించి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నిరుద్యోగ యువత వారు కోరుకుంటున్న రంగంలో దానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంకల్ప ఫండ్స్ వినియోగించి ప్లానింగ్ ద్వారా కోర్సులకు శిక్షణ తరగతులు మరియు స్వయం ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యువతకు ఎస్వీ యూనివర్సిటీలో నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతినెల డ్రోన్ ట్రైనింగ్ మీద శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. RSETI సంస్థ ద్వారా నారావారిపల్లి లోని యువత కోసం లైట్ మోటర్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలియజేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గం లోని నాయుడుపేట నందు త్వరలో పి ఎం కె వి వై- స్కిల్ హబ్, ఇతర శిక్షణ కేంద్రం లాగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు తెలియజేశారు. పీఎం విశ్వకర్మ లో శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు త్వరలో వారికి డి బి టి సాయం, టూల్ కిట్స్ అందజేయాలని అంతేకాకుండా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలియజేశారు. జిల్లాలోని 21 సంవత్సరాలు పైన ఉన్న మరియు 24 సంవత్సరాల లోపల ఉన్న యువతీ యువకులు, పీఎం ఇంటర్న్ షిప్ పథకం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ఇంటర్న్ షిప్ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. పీఎం ఇంటర్న్‌షిప్, పీఎం విశ్వకర్మ, పీఎంకెవివై పథకాల ప్రోగ్రెస్ సమీక్షిస్తూ ఆంధ్ర ప్రదేశ్ లో తిరుపతి జిల్లా మొదటి స్థానం లో ఉన్నందుకు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని అభినందించారు. తిరుపతి జిల్లాలోని యువతీ యువకులను ఉద్దేశించి రాబోయే రోజుల్లో ప్రతి ఒక నియోజకవర్గంలో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు మెరుగ్గా కల్పించాలని తెలియజేశారు. అలాగే జిల్లాలో డిమాండ్ ఉన్న కోర్సులను గుర్తించాలని జిఎం,పరిశ్రమలు, డిఇఓ, ఎంప్లాయిమెంట్, పిడి,డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని భారీ, మధ్యతరగతి పరిశ్రమంలోని అవకాశాలను ఇదివరకే గుర్తించడం జరిగింది ఈ గుర్తించిన అవకాశాలను యువతకి జాబ్ మేళాల ద్వారా ఇండస్ట్రీ కస్టమైసేడ్ స్కిల్ ట్రైనింగ్ ద్వారా ఉపాధి కల్పించవలసిందిగా ఆదేశించారు. జిల్లాలో పదవ తరగతి , ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, ఇంజనీరింగ్ కోర్సులు చేసిన వారిని గుర్తించి వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎలక్ట్రీషియన్ , వైర్ మెన్, మోటార్ మెకానిక్ విభాగాలతో ప్లంబర్ , కార్పెంటర్ తదితర అంశాల్లో కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ స్కిల్ డెవలప్మెంట్ కమిటీ కన్వీనర్ డిఆర్డిఏ ,ప్రాజెక్ట్ డైరెక్టర్, శోభన్ బాబు , జిఎం, ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ శ్రీరామ్ మూర్తి, , జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఆర్. లోకనాథం శ్రీ పద్మావతి యూనివర్సిటీ , శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రతినిధులు, ఎల్విఎం విశ్వనాథ రెడ్డి, ఎడి న్యాక్ సతీష్ చంద్ర, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, వెంకటరమణ, శ్రీమతి .సరిత, జి డి ఎం, సీడప్, ఐటిఐ, పాలిటెక్నిక్ కన్వీనర్స్, ఎస్ సి , ఎస్టి,బీసీ, డి.డి.,సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, మైనారిటీ కార్పొరేషన్ ఈడీలు, ఏపీ ఎస్ఎస్డిసి, నాక్, సీడ్ యాప్, ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు జరిమానాలు సకాలంలో చెల్లించాలి



రొంపిచెర్ల మేజర్‌న్యూస్: వాహనదారులు జరిమానాలు సకాలంలో చెల్లించాలని రొంపిచెర్ల ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సర కాలంగా వాహనాలు తనిఖీ చేసి వేసిన జరిమానాలు వాహనదారులు సకాలంలో చెల్లించాలని కోరారు. జరిమానాలు చెల్లించక పోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పని సరిగా పాటించాలని కోరారు. రికార్డులు సక్రమంగా పెట్టుకొని వాహనాలు నడపాలని కోరారు. అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు తప్పనిసరి అన్నారు. పోలీసు వారు వేసిన జరిమానాలు సమీప మీసేవ కేంద్రాలలో, సచివాలయంలో చెల్లించి రశీదులు తీసుకోవాలని కోరారు. అలాగే స్థానిక పోలీసు స్టేషన్ కు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకోవాలని అన్నారు. ఒక వేళ ఏడాది పాటు విధించిన జరిమానాలు చెల్లించకపోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

# సనాతన ధర్మాన్ని కాదు..అటవీ భూములను కాపాడండి

–డిప్యూటీ సీఎం కు హేతువాద సంఘం డిమాండ్




**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** సనాతన ధర్మాన్ని కాపాడతామని డబ్బాలు కొట్టె రాష్ట్ర డిప్యూటీ సీఎం మరియు అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్..మొదట అన్యాక్రాంతమవుతున్న అటవీ భూములను పరిరక్షించాలని "హేతువాద సంఘం"అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఒక సామాన్యుడు అటవీ భూమిలో చిన్న కట్టె పుల్ల విరిస్తే జైల్లో పెడతామని బెదిరించే అటవీశాఖ అధికారులు..తిరుపతి జిల్లా బిఎన్ కండ్రిక మండలం,కల్లివెట్టు గ్రామం సర్వేనెంబర్ 295 లోని అంజూర్ అటవీ శాఖ భూమిని సుమారు 21 ఎకరాలు డీప్ ఫారెస్ట్ ను కల్కి ట్రస్ట్ వాళ్ళు ఆక్రమించి పెద్దపెద్ద శాశ్వత కట్టడాలను నిర్మిస్తుంటే..ఎందుకు చోద్యం చూస్తున్నారని ప్రశ్నించారు. కల్కి ట్రస్ట్ వాళ్లు ఆశ్రమం పేరుతో విదేశీయులను ఇక్కడికి రప్పించి యాగాలు,యోగాలు,ధ్యానం అంటూ అటవీశాఖ నిబంధనలకు విరుద్ధంగా పర్యావరణాన్ని నాశనం చేస్తున్నా.. అటవీశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయమన్నారు.వీటిని చూసి సహించలేక హేతువాద సంఘం తరపున అటవీ శాఖ అధికారులపై, అలాగే కల్కి ట్రస్ట్ వారిపై ఒక సాధారణ పౌరునిగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ (హెచ్) బాధ్యతలు ఎరిగినవానిగా తాను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెన్నై నందు కేసు వేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై గతంలో తాను సమాచార హక్కు చట్టం కింద సమాచారం అడిగితే,అటవీశాఖ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ,అది మా పరిధిలోకి రాదు వేరే వారి పరిధి అంటూ సరైన సమాచారం ఇవ్వకుండా దాటవేశారని, అందుకే తాను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కేసును ప్రముఖ న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వాదిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు విలువ చేసే అటవీ భూములను ఆక్రమించి కట్టడాలను నిర్మించడమే కాకుండా, అక్కడికి విదేశీయులను రాత్రుల్లో రప్పించి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంటే..సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తాను అని చెప్పుకుంటున్న రాష్ట్ర అటవీ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ ఏమి చేస్తున్నారని,ఇదేనా సనాతన ధర్మాన్ని పరిరక్షించడం అంటే అంటూ నిలదీశారు.తక్షణం ప్రభుత్వం స్పందించి ఇలాంటి అక్రమ కట్టడాలను తొలగించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో తను వేసిన కేసును మద్రాసు వారు స్వీకరించి అటవీ శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్ కు,కల్కి ట్రస్ట్ కు ప్రతి ఒక్కరికి నోటీసులు పంపి విచారిస్తామని ట్రిబ్యునల్ వారు తనకు చెప్పారని ఆయన వివరించారు. అనంతరం హేతువాద సంఘం ప్రముఖుడు డాక్టర్ ఏఆర్.రెడ్డి మాట్లాడుతూ..ఒక పేదవాడు బతకడానికి ప్రభుత్వ భూమిలో చిన్న పాక వేసుకుంటే..తక్షణం అధికారులు స్పందించి ఆ పాకను కూల్చేస్తారు.అదే ప్రజల బతుకులను నాశనం చేసే ఇలాంటి దొంగ బాబాలు,స్వామీజీలు ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే మాత్రం చోద్యం చూస్తారని చీత్కరించారు.ప్రజలు చైతన్యవంతులై ఇలాంటి దొంగ బాబాలను,స్వామీజీల మాటలను నమ్మవద్దని సూచించారు. సమావేశంలో వీరితో పాటు భూ బాధితుడు ముని చంద్రయ్య పాల్గొన్నారు.

# మా సమస్యలను పరిష్కరించండి : గ్రామ రెవెన్యూ సహాయకులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మా సమస్యలను పరిష్కరించాలని శ్రీకాళహస్తి రెవెన్యూ సహాయకులు శుక్రవారం శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో గల తిరుపతి రెవిన్యూ డివిజన్ లో పనిచేస్తున్న గ్రామ రెవిన్యూ సహాయకులు దశాబ్దాలుగా పార్ట్ టైమ్ ఉద్యోగులుగా పిలవబడుతూ మా యొక్క వ్యవస్థలో తర తరాలుగా అనేక రూపాలలో మేము ప్రభుత్వంలో భాగమై మావంతు పనిచేస్తూ చాలీ చాలని జీతాలతో జీవితాలను గడుపుతూ దశాబ్దాలు గడిచిపోయినా ప్రస్తుతం కూడా కేవలం 10 వేల 500 రూపాయల జీతంలో జీవనం కొనసాగిస్తూ ఉన్నామునీ తరాలు మారుతున్నాయే గాని మా తల రాతలు మాత్రం మారడం లేదని మా వీఆర్ఏలు ఆవేదన వ్యక్తపరిచారు.పేరుకు పార్ట్ టైమ్ ఉద్యోగులం అయినా ప్రభుత్వ కార్యకలాపాలలో వివిధ ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా మేము అహర్నిశలు అన్ని శాఖల అధికారులకు అందుబాటులో ఉంటూ మా యొక్క శక్తి సామర్థ్యాలు మేరకు పని చేస్తూఉన్నామనీ అన్నారు.అంతేగాక అవసరాలను బట్టి ఆర్డిఓ కార్యాలయాలలోను తహసీల్దార్ కార్యాలయాలలో కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్, వాచ్మెన్, డ్రైవర్లు పనిచేస్తూ ఉన్నామనీ ఎన్ని బాధ్యతలు మాకు అప్ప జెప్పినా మేము భాధ్యత స్వీకరించి పనిచేస్తూ ఉన్నామన్నారు. అంతే గాక ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టరు ఉత్తర్వు మేరకు చిత్తూరు డివిజన్, మదనపల్లి డివిజన్ లలో వీఆర్ఏల నుండి అటెండర్, వాచ్మెన్ ప్రమోషన్ కల్పించే విషయమై ఇప్పటికి సీనియారిటీ లిస్టు తయారు చేయుట కొరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో గల చిత్తూరు, మదనపల్లి రెవిన్యూ డివిజన్ కిందికి వచ్చే మండలాలకు వీఆర్ఏల నుండి అటెండర్, వాచ్మెన్ ప్రమోషన్ అర్హత కలిగిన ఎలిజిబులిటీ లిస్ట్ పంపమని చిత్తూరు ఆర్డిఓ మదనపల్లి సబ్- కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారని గుర్తు చేశారు. మాపై దయవుంచి తిరుపతి సబ్ కలెక్టర్ వీఆర్ఏల అర్హతలను బట్టి వివిఆర్ఏల నుండి అటెండర్, వాచ్మెన్, రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్ లు ప్రమోషన్లు ఇచ్చి మాకు న్యాయం చేయగలిగితే మా జీవితాలు చిన్నా భిన్నం కాకుండా సమాజంలో నిలబడగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, సాంబ, అంకయ్య, నాగరాజు, హరి,గౌరమ్మ, సుభాషిణి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి : రైతుల అవస్థలు

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరితో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సరఫరా లో అంతరాయాలు, విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తోంది. తరచూ షార్ట్ సర్క్యూట్స్ కావడం ట్రాన్స్ఫార్మర్లు, బోరు మోటర్లు స్టార్టర్లు కాలిపోవడం జరుగుతోంది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ అంటే మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. విద్యుత్తు లైన్లు తనిఖీ చేయకపోవడం, లైన్లో వెంబడి చెట్లను తొలగించకపోవడం అలాగే 11 కెవి విద్యుత్ లైన్లు వెలుతుండటం అధికారులు పట్టినట్లు వ్యవహరించడంతో తీవ్ర ఇక్కట్లు పడాల్సి వస్తోంది. పాకాల మండలంలో రైతులు దయనీయ స్థితిని ఎదుర్కొంటున్నారు. సూరినేని పల్లికి చెందిన భాస్కర్ నాయుడుకు చెందిన వ్యవసాయ బోరుకు వచ్చే విద్యుత్ వైరు కాలిపోయి మూడు నెలలు కావస్తోంది. అధికారులకు ఫిర్యాదు చేస్తే కేబుల్ వైర్ లేదని వచ్చినప్పుడు వేస్తామని చెబుతున్నారు. పంట ఎండిపోతుందని, నీరు ఉన్న ఫైల్ వేయలేని స్థితిలో పదేపదే అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదు. రైతులు నూతన వ్యవసాయ కనెక్షన్ల కొరకు దరఖాస్తు చేసి ఏడు నెలలు కావస్తున్నా ఇంతవరకు కనెక్షన్ ఇవ్వలేదు. వర్షాలు బాగా పడి పంటలు వేయాలంటే విద్యుత్తు కనెక్షన్ లేకపోవడం, విద్యుత్ వైర్లు మరమ్మత్తు చేయకపోవడం అసలు అధికారులు లైన్లవెంబడి వెళ్లకపోవడంతో రైతులు గోడు చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. కిందిస్థాయిలో లైన్ మేన్లదే హవా కొనసాగుతోంది. లైన్ మాన్ లో వినియోగదారులను చులకనగా చూడటం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం లంచాలకు అలవాటు పడటం ఇది తెలిసి అధికారులు పట్టనట్లు వ్యవహరించడం తీవ్ర ఆరోపణలకు కారణమవుతోంది. ప్రభుత్వ శాఖలలో అన్ని శాఖల్లోకి విద్యుత్ శాఖలోనే అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. కింది స్థాయిలో లైన్ మేన్ లు పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళకుండి తామే చేస్తామని వినియోగదారులపై అజమాయిషి చేస్తున్నారు. సాక్షాత్తు చంద్రగిరి శాసనసభ్యుడు చెప్పిన పట్టించుకోలేనంత నిర్లక్ష్య వైఖరి విద్యుత్ శాఖలో ఉంది. విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుకుంటున్నారు.

## ఉపాధి హామీ ఎంప్లాయిస్ డైరీ ఆవిష్కరణ

**యదమరి, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకం ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సేవా సంఘం డైరీ ని చిత్తూరు జిల్లా కలెక్టర్, సుమిత్ కుమార్, ఉపాధి హామీ జిల్లా సంచాలకులు రవి కుమార్ చేతుల మీదుగా డైరీ ని ఆవిష్కరించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చిత్తూరు జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధి హామీ ఉద్యోగస్తుల సేవా సంఘం సభ్యుల



ఆధ్వర్యంలో డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉపాధి హామీ ఏపీఓలకు,ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉపాధి హామీ పథకం కింద పనులపై అవగాహన కల్పించి మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సేవ అధ్యక్షులు గుణశేఖర్, అన్నమలై, మురుగేషన్, కిరణ్ కుమార్, విశ్వనాథన్, బాల, వాలే నాయక్, మనోహర్, ఏపీఓ బాల పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయానికి త్రివర్ణ విద్యుత్ కాంతులతో ముస్తాబు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవం వేడుకలకు తిరుపతి జిల్లా కలెక్టరేట్ భవనం ప్రత్యేక ఆకర్షణగా త్రివర్ణ విద్యుత్ కాంతులతో ముస్తాబైంది. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి భవనం నలువైపులా త్రివర్ణ రంగుల కాంతులతో విరాజిల్లుతోంది. ఈ ప్రత్యేక అలంకరణ దేశభక్తిని ప్రతిబింబించేలా త్రివర్ణ పతాక రంగులతో ప్రదర్శించబడింది. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వెలుగు కాంతులు ప్రజలను ఆకట్టుకుంటూ ఆకర్షణీయంగా ఉన్నాయి.



## జేపీసీ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** జెఎసి తిరుపతి వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మెటర్నిటీ హాస్పటల్ నందు పేషెంట్స్‌కి, వారి బంధువులకు ఉచితంగా అల్పాహారాన్ని అందించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ ప్రొడ్యూసం, బాలాజి నర్సింగ్ కాలేజీ ఛైర్మన్ డా:యలమంచిలి ప్రవీణ్ విచ్చేసి ఆయన చేతుల మీదుగా అన్నదానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ




పేదవారికి ముఖ్యంగా పేద మహిళలకు అందించే ఈ అల్పాహారం వారికి,వారి బంధువులకు ఎంతగానో తోడ్పడుతుందని, ఇలాంటి కార్యక్రమాల వల్ల సామాన్య ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తుందని దీని ద్వారా వారి ఆరోగ్యమే కాకుండా వారు నిత్య జీవితంలో ఎంతో ఉత్సాహంగా వారి పనులు చేసుకోగలరని. అల్పాహారాన్ని తిన్న పేషెంట్స్ అలాగే వారి బంధువులు చాలా రుచిగా,సుచిగా ఉందని, ఈ ఆహారాన్ని అందించిన వారు చల్లగా ఉండాలని అన్న ధాత సుఖీభవ అని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథి రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ ఆర్ఆర్ రెడ్డి,జేఏసీ సభ్యులు జీవన్ వైస్ చైర్మన్ జేసీ జి.శంకర్,జోన్ ఆఫీసర్స్ జెసి సోమయ్య,జెసి రమణ,జెసి గుణ,జెసి రాజేష్,జెసి భాస్కర్,జెసి వినయ్,జెసి పద్మనాభ, జెసి సభ్యులు జెసి దిలీప్ కుమార్ రెడ్డి,జెసి దిలీప్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.

## బీస్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి (బీస్)-2025 డైరీని తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు శుక్ర వారం ఆవిష్కరించారు. తిరు పతిలో



ఓ ప్రైవేట్ హోటల్‌లో శుక్రవారం సాయంత్రం 'బీస్' డైరీని ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న బలిజ ఉద్యోగులు ఏకమై వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండడం గొప్ప విషయమ న్నారు. ఈ పరంపర ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం బీస్ గౌరవాధ్యక్షులు ఎస్.ముని శంకరయ్య, చిత్తూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నీలం నరేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి తోకల అశోక్ కుమార్‌లు మాట్లాడుతూ వివిధ శాఖల్లో విధులు నిర్వహి స్తున్న బలిజ ఉద్యోగులు కులంతో సంబంధం లేకుండా అన్ని కులాలవారికి, మతాల వారికి సహాయ సహకారాలను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మాజీ ఎమ్మెల్యే ఏ. మోహన్, నెల్లూరు బీస్ ప్రధాన కార్యదర్శి చక్రధర్, బీస్ ఉపాధ్యక్షులు సిహెచ్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, బాస్ అధ్యక్షులు సురేష్, పూల సురేష్, సాయి సుధాకర్, కిషోర్, ప్రభు రెడ్డి, వి.చంద్రశేఖర్ రావు, పి.బాలాజీ, కె.జయప్రకాశ్, తోటమధుసూధన, ఎ.మోహన్, నాగరాజు, కిషోర్, వేంకటాద్రి, కె.మురళి, కె.సుమన్ తదితరులు పాల్గొన్నారు .

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి లో33/11 కె.వి. కె.సి పేట పరిధిలోని 11 కె వి భాగ్య నగరం ఫిడర్ నందు విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగును. 132 కె.వి లైన్ రేణిగుంట నుండి తిరుపతి 11 కె.వి లైన్ మార్చుట కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును అని ఏపి.ఎస్పి. డి.సీయాల్ ఆపరేషన్ టౌన్ డివిజన్ విద్యుత్ ఈ.ఈ. వి.చంద్ర శేఖర్ తెలిపారు. విద్యుత్ సరఫరా ఉండని ముండ్లపూడి, పొరకపల్లి పరిసర ప్రాంతాల వినియోగదారులు సహకరించవాలసినీదిగా కోరడమైనది అని ఆయన తెలిపారు

## సమస్య పరిష్కారం

### ఒకే ఇంటికి రెండు సార్లు టాక్స్

సూర్య ఎఫెక్ట్

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గల నేతాజి నగర్‌లో గల సుబ్రమణ్యం భార్య యస్.అనిత ఇంటి నెంబర్ 5-36 నేతాజీ నగర్ పేరుతో 29 డిసెంబర్ 2021న 2018-19 ఆర్థిక సంవత్సరమునకు గాను అసెస్ మెంట్ నెంబర్ 836 తో ఇంటిపన్ను 878 రూపాయలు కట్టించుకొని రసీదు ఇవ్వడం జరిగింది.అదే ఇంటి నెంబర్‌తో జర్నలిస్ట్ కాలనీ పేరుతో 5-36 ఇంటి నెంబర్ కు ఇంటిపన్ను చెల్లించలేదని తిరిగి 15 ఫిబ్రవరి 2024న ఇంటిపన్ను 2018-19 సంవత్సరానికి తిరిగి 878 రూపాయలు కట్టించుకోవడం జరిగింది.ఈ విషయం పై ఎన్నిసార్లు గ్రామపంచాయతీ కార్యదర్శిని అడుగగా ఇప్పుడు చూస్తాం,అప్పుడు చూస్తాం,తర్వాత రండి అంటూ చెప్పడం జరిగింది.ఈ విషయం పైన ఎవరిని సంప్రదించాలో తెలియక ఇన్నిరోజులు అవస్థపడ్డానని సుబ్రమణ్యం వాపోయాడు.కావున ఉన్నతాధికారులు విచారణ చేసి న్యాయం చేయగలరని నేటి దినపత్రిక సూర్యలో వచ్చిన వార్తాకథనానికి స్పందించిన అధికారులు సమస్యను పరిష్కరించడం జరిగిందని,నేటి దినపత్రిక సూర్యకు కృతజ్ఞతలు తెలియజేసిన బాదితుడు సుబ్రమణ్యం. ఆయన మాట్లాడుతూ ఇకనైనా అధికారులు నాకు జరినట్లు ఇంకెవరి చేయకుండా ఉండాలని కోరడమైనది.



ఒకే ఇంటికి రెండు సార్లు పన్ను!

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** స్థానిక నేతాజి నగర్‌లోని వినియోగదారుడు సుబ్రమణ్యం భార్య అనిత ఇంటి నెంబర్ 5-36 నేతాజీ నగర్ పేరుతో 29 డిసెంబర్ 2021 న 2018-19 సంవత్సరానికిగాను అసెస్‌మెంట్ నెంబర్ 836తో ఇంటిపన్ను రూ.878లు కట్టించుకొని ... ఇచ్చారు. అదే ఇంటి నెంబర్‌తో జర్నలిస్ట్ కాలనీ పేరుతో 5-36 ఇంటి నెంబర్‌కు ఇంటి... చెల్లించలేదని తిరిగి 15 ఫిబ్రవరి 2024న ఇంటిపన్ను 2018-19 సంవత్సరానికి తిరిగి ... రూపాయలు కట్టించుకున్నారు. ఈవిషయంపై ఎన్నిసార్లు గ్రామపంచాయతీ కార్యదర్శిని ...గగా ఇప్పుడు చూస్తాం, అప్పుడు చూస్తాం, తర్వాత రండి అంటూ చెప్పారు. ఈ విషయ... ఎవరిని సంప్రదించాలో తెలియక ఇన్నిరోజులు అవస్థపడ్డానని సుబ్రమణ్యం వాపో... ఉన్నతాధికారులు విచారణ చేసి న్యాయం చేయగలరు.



## తిరుమలలో కాలం చెల్లిన విశ్రాంతి భవనాల పునర్ నిర్మాణాలకు చర్యలు : ఈఓ



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో కాలం చెల్లిన విశ్రాంతి గృహాల స్థానంలో పునర్ నిర్మాణాలు చేపట్టడానికి కార్యాచరణ రూపొందించాలని టిటిడి ఈఓ శ్యామల రావు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తిరుమలలో శుక్రవారం అదనపు ఈఓ వెంకయ్య చౌదరితో కలిసి సుదర్శన్, గోవర్ధన్, కళ్యాణి, సి-టైప్ క్వార్టర్లు, పద్మావతి ప్రాంతంలోని కొన్ని ప్రదేశాలను అధికారులతో కలిసి విశ్రాంతి గృహాల తాజా పరిస్థితిని పరిశీలించారు.సాధారణ భక్తుల సౌకర్యార్థం సదరుప్రదేశాలలో విశ్రాంతి గృహాలను పునర్ నిర్మించడానికి నిర్దిష్ట ప్రణాళికను రూపొందించాలని సీఈ సత్యనారాయణను ఆదేశించారు. **పరిశీలనలో గుర్తించబడిన సమస్యలు...** సదరు విశ్రాంతి గృహాలన్నీ 6 దశాబ్దాల క్రితం నిర్మించడంతో వర్షాకాలంలో లీకేజీలతో భక్తులు అవస్థలు పడుతున్నారు. సరైన పార్కింగ్ సదుపాయాలు, విశాల స్థలం లేవు. భవన నిర్మాణాలు పాత పద్ధతిలో నిర్మించడం మూలంగా భవనాల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. పాత భవణాలలో లీకేజీలు, అపరిశుభ్రత, పార్కింగ్ తదితల అంశాలపై భక్తుల నుండి క్రమం తప్పకుండా టిటిడికి ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా భవణాలను పునర్ నిర్మాణాలు చేయాల్సి ఉందని ఇంజనీరింగ్ అధికారులకు ఈఓ సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓలు భాస్కర్, హరీంద్రనాథ్, ఈఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తిరుమల నంబి సన్నిధిని దర్శించుకున్న మలయప్ప

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో 25 రోజుల పాటు అధ్యయనోత్సవాలు పూర్తయిన సందర్భంగా మరుసటి రోజు శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామి వారు శుక్రవారం సాయంత్రం దక్షిణ మాడ వీధిలో తిరుమల నంబి సన్నిధిని దర్శించుకున్నారు.సహస్ర దీపాలంకార సేవ అనంతరం సన్నిధిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## పల్లెల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం : శ్రీనివాసులు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** పల్లెల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారిందని సీఎం నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అటు రాష్ట్ర పాలన సులూరుపేట నియోజకవర్గ పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు అన్నారు. సులూరు పేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ, మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సారథ్యంలో అరుంధతి వాడ, హరిజనవాడ కాలనీలో సిమెంట్ రోడ్లు కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని మనవాలి గ్రామ ప్రజలు తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి మనవాలి గ్రామంలో దళిత వాడలు అరుంధతి వాడ, హరిజనవాడ కాలనీలో సిమెంట్ రోడ్డు లేవని ఏ ప్రభుత్వం వచ్చిన మా మా దళితవాళ్లను పట్టించుకునే నాధుడే లేరని ఎన్నో ఏళ్లుగా నరకయాతన అనుభవించామని.



కూటమి ప్రభుత్వంలో సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో దళితవాడలకు మోక్షం కలిగాయ వారి ఆదేశాల మేరకు సిమెంట్ రోడ్డు పనులకు పుట్టి చేయడం జరిగిందని ,ఎన్నో ఏళ్లగా అరుంధతి వాడ , హరిజనవాడ కాలనీకి ఎన్ని ప్రభుత్వాలు మారిన రోడ్డు వేసిన పరిస్థితి లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం చొరవతో సిమెంట్ రోడ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పనిచేస్తుందని కొనియాడారు. నియోజకవర్గాన్ని, ఓజిలి మండలా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా మన ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నిధులు పుష్కలంగా వస్తున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తక్కువ రోజుల్లోనే ఎక్కువ మంది ప్రజల మెప్పు పొందిన ఘనత సీఎం నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని తెలిపారు.